ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# ప్రభాత వార్త

శుక్రవారం 06, జనవరి 2023 16 పేజీలు

## సమిష్టి కృషితో కంటి వెలుగును విజయవంతం చేయాలి

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



16లో...



2 లో..

ఛాయిస్ పెంచాలంటున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఆందోళన చెందుతున్న విద్యార్థులు

రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలి

### పదవ తరగతి మోడల్ ప్రశ్నాపత్రంపై..

# విమర్శలు

2023 ఏప్రిల్‌లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలను 11 పేపర్ల నుండి ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం మోడల్ పేపర్స్‌ను పరీక్షల విభాగం వెబ్‌సైట్‌లో ఉంచారు. మోడల్ పేపర్స్‌ను చూసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఛాయిస్ తగ్గించడం, మోడల్ ప్రశ్నాపత్రం కూర్పు పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉత్తీర్ణతా శాతం తగ్గడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు.

విద్యావిభాగం ఖమ్మం, ప్రభాతవార్త

2020 మార్చిలో రెండు పరీక్షలు పూర్తి అవగానే కరోనా కారణంగా మిగిలిన పరీక్షలు వాయిదా వేశారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యార్థులను పాస్ చేశారు. 2020-21 విద్యా సంవత్సరంలో పరీక్షలు నిర్వహించకుండానే విద్యార్థులను పాస్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2021-22 విద్యా సంవత్సరంలో 70 శాతం సిలబస్‌తో 50 శాతం ఛాయిస్ ఇచ్చి పరీక్షలను 2022 మేలో నిర్వహించగా విద్యార్థులు పెద్దగా ఒత్తిడికి గురి కాలేదు. స్వేచ్ఛగా, నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు అయ్యారు. ఈ ఏడాది నిర్వహించే పరీక్షల మోడల్ పేపర్స్ చూస్తే విద్యార్థులు అయోమయం చెందడంతో పాటు ఒత్తిడికి గురవుతున్నారు. మోడల్ పేపర్స్‌ను చూస్తే రెండు, మూడు మార్కుల ప్రశ్నలన్నీ రాయాల్సి ఉంటుంది. ఛాయిస్ ఇవ్వలేదు.





2లో...

### వామపక్షాల ఏకీకృతే..

# లక్ష్యం

నియోజకవర్గం సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

బిజేపీ వ్యతిరేక పార్టీలతో కలిసి పోటీచేస్తాం

గెలుపు ఓటములు నిర్ణయించేది ఎర్రజెండానే

ఉమ్మడి జిల్లాలో బలమైన ఓటు బ్యాంకు

10 సీట్లు గెలిచి తీరుతాం

వచ్చే అసెంబ్లీలో పాగా వేస్తాం

**చర్ల, ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల అన్నింటిని ఒక్కతాటిపై తెచ్చేందుకు కసరత్తు జరుగుతుందని సీపీఐ, సీపీయం ఒక్కటై మతతత్వ బిజేపీ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని వామక్షాలతో కలిసి వచ్చే పార్టీకి తమ మద్దతు ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం చర్ల సీపీఐ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజాలు అయిన అంబానీ, అధాని గ్రూపులకు దేశ సంపదను దోచి పెడుతుందని విమర్శించారు. పాలక ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో దేశాన్ని తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు పావులు కదుపుతుందని అందులో భాగంగా తమ మాటవినని రాష్ట్రాలపై ఈడీ సీబీఐ ఇతర సంస్థలపై దాడులు చేస్తుందని దుయ్యబట్టారు. కేవలం ఆయా రాష్ట్రాలలో అధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రభుత్వాలను ఇరకాటంలో పడవేస్తుందని, ఇటువంటి చర్యలకు వామపక్ష పార్టీలు భయపడవని అన్నారు. నయానోభయానో లొంగదీసుకుని అధికారం కోసం పాకులాడుతుందని విమర్శించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో

## ఇద్దరు మావోయిస్టు కొరియర్లు అరెస్టు

-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్



2లో...

## కొత్త గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

- మూడు ఉపరితల గనుల ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు చర్యలు
- సమీక్షా సమావేశంలో సింగరేణి సీఎండి శ్రీధర్

16లో...



### ఐటిడిఏ ఆధ్వర్యంలో చేస్తున్న..

## ఉత్పత్తులు అమోఘం

-మా రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు అమలు చేయడానికి ప్రణాళిక చేస్తున్నాం

-ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా లైట్ ఫుడ్ డిపిఎంఓఎల్ఎం సుష్మిక సమంతరాయ్

2లో...



# పదవ తరగతి మోడల్ ప్రశ్నా పత్రం రూపొందించడంపై సర్వత్రా విమర్శలు

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులు ఏ ఒక్క ప్రశ్నకు జవాబు రాయకపోయినా మార్కులు కోల్పోవాల్సి వస్తుంది. వ్యాసరూప ప్రశ్నలు సెక్షన్ ప్రకారం కాకుండా గ్రూప్ మాదిరి ఛాయిస్ ఇవ్వడం విద్యార్థులకు ఇబ్బంది కలిగించనుంది. ఒక్క గ్రూప్‌లో రెండు ప్రశ్నల చొప్పున ఆరు గ్రూప్‌లుగా తయారు చేసి రెండు ప్రశ్నల్లో ఒక్క ప్రశ్నకు సమాధానం రాయాలని నిర్ణయించారు. రెండింటిలో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం రాయకపోయినా విద్యార్థులు నష్టపోవడం ఖాయం. మూడు గంటల సమయంలో వ్యాసరూప ప్రశ్నలు, రెండు, మూడు మార్కుల ప్రశ్నల జవాబులు రాయాలంటే సమయం సరిపోదంటున్నారు. సైన్స్ సబ్జెక్టును ఒకే రోజు కాకుండా ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒకరోజు, బయాలజీ మరొక రోజు నిర్వహించాలంటున్నారు. మార్పులు చేయకపోతే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నష్టపోతారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. 2, 3 మార్కుల ప్రశ్నలకు కనీసం 30 శాతం ఛాయిస్ ఇవ్వాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తేనే విద్యార్థుల ఇబ్బందులు తొలగుతాయని చాయిస్ ఇవ్వకపోతే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు కఠినంగా మారుతాయని తద్వారా ఉత్తీర్ణతా శాతం తగ్గే అవకాశాలు ఉంటాయని ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు పరీక్షా విధానంపై పునరాలోచన చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలని ఛాయిస్ పెంచాలని, వ్యాసరూప ప్రశ్నలను కుదించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచన చేస్తుందని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

# కొత్త గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇల్లెందు, ప్రభాతవార్త :

2023 కొత్త సంవత్సరంలో ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌తో పాటు మరో మూడు ఉపరితలగనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని, దీనికింబంధించిన అన్ని ఏర్పాట్లు కాలపరిమితికి లోబడి యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండి ఎన్.శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణిలో కొత్తగా చేపట్టనున్న ప్రాజెక్టులపై బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, ప్రాజెక్టు ప్లానింగ్ అధికారులు, ఏరియాల జీఎంలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో చేపట్టనున్న 10 ప్రాజెక్టులపై విస్తృత ంగా చర్చించిన ఆయన కొత్త సంవత్సరంలో కనీసం నాలుగు గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని సూచిస్తూ అందుకు దశలవారీగా చేపట్టాల్సిన కార్యచరణను నిర్ధేశించారు. ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ నుంచి వచ్చే నెల నుంచి ఓవర్ బర్డెన్ తొలగింపు మొదలు పెట్టాలని, మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని స్పష్టం చేశారు. అలాగే కొత్తగూడెంలో చేపట్టిన వీకే కోల్ మైన్ నుంచి ఈ ఏడాది జూన్ నుంచి ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభించాలని, బెల్లంపల్లి ఏరియాలోని ఓలేటి ఉపరితలగని, ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీ విస్తరణ (రొంపేడు) గని నుంచి జూలై నుంచి ఉత్పత్తికి సన్నాహాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ గనులకు సంబంధించిన అటవీ, పర్యావరణ తదితర అనుమతులు పొంది ఓబీ కాంట్రాక్టులు కూడా ఖరారు చేయాలని దిశా నిర్ధేశం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బెల్లంపల్లి ఏరియాలోని ఎంవీకే ఓసీ తదితర గనుల ప్రారంభానికి అన్ని అనుమతులు సాధించాలని, దీని కోసం ఇప్పటి నుంచే ప్రణాళికా బద్దంఆ ముందుకు పోవాలని సీఎండి సూచించారు. ప్రస్తుతం ఉత్పత్తి ప్రారంభించిన కొత్త ఓపెన్ కాస్టు గనుల వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలనే ప్రారంభించిన జీడీకే కోల్‌మైన్ నుంచి ఏడాదికి 30 లక్షల టన్నులు, ఇందారం ఓపెన్ కాస్ట్ నుంచి 26 లక్షల టన్నులు, కేకే ఓసీ గని నుంచి 22.5 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఫైనాన్స్, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) ఎన్.బలరాం, డైరెక్టర్ (ఇఅండ్ఎం) డి.సత్యనారాయణరావు, అడ్వయిజర్ మైనింగ్ డిఎన్ ప్రసాద్, అడ్డయిజర్ ఫారెస్ట్రీ సురేంద్రపాండే, ఈడీ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (సీపీపీ) సీహెచ్ నర్సింహారావు, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ, జీఎం (పిఅండ్పి) కొండయ్య, జీఎం (ఎస్టేట్స్) రవిప్రసాద్, కార్పోరేట్ జీఎంలతో పాటు ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఆధ్వర్యంలో చేస్తున్న ఉత్పత్తులు అమోఘం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఐటిడిఏ ఈ క్రిశాట్ షాట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న శానిటరీ నాప్కిన్స్ యూనిట్ న్యూట్రిషన్ ఫుడ్ యూనిట్, సమ్మక్క జాయింట్ లేబిలిటీ యూనిట్ మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల వస్తువులను పరిశీలించి రీసెర్చ్ చేసి మా రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా లైట్ ఫుడ్ డిపిఎంఓఎల్ఎం సుష్మిక, సమంతరాయి, కమిటీ సభ్యులు అన్నారు. గురువారం భద్రాచలం పర్యటనకు వచ్చిన ట్రైకార్ ఛైర్మన్ రామచంద్ర నాయక్‌ను శ్రీ లక్ష్మి గణపతి జాయింట్ లేబిలిటీ గ్రూప్ వారు తయారు చేస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ కేంద్రంలో ఈ బృందం సభ్యులు మర్యాద పూర్వకముగా కలిసి ఇక్కడ గిరిజన మహిళలు గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కోసం వారి ఆరోగ్య పరిరక్షణ కోసం తయారు చేస్తున్న న్యూట్రిషన్ ఫుడ్, షాంపూలు, సబ్బులు, న్యాప్కినులను 60% సబ్సిడీతో, ఐటిడిఏ ఆధ్వర్యంలోని జిసిసి ఎంఎస్ఎంఈ ల ద్వారా తయారు చేసుకుని మార్కెట్ సౌకర్యం ద్వారా అలాగే అశ్రమం పాఠశాలలకు సరఫరా చేసి వారి యొక్క జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషదగ్గ విషయమని ఈ యొక్క పథకాలను మా రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని అందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించుకుని అక్కడ ఉన్న గిరిజన మహిళలకు తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. భద్రాచలం ఐటిడిఏ ద్వారా నిరుద్యోగ మహిళల కొరకు ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టడం చాలా ఆనందించవలసిన పరిణమణి ఇక్కడ వాతావరణం చాలా బాగుందని మరల ఒకసారి తప్పనిసరిగా వచ్చి ఇంకా ఏమైనా తెలియన విషయాలు ఉంటే తెలుసుని మా రాష్ట్రంలోని గిరిజన మహిళల సంక్షేమానికి మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మి ప్రసాద్, ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, స్వాతి, పిఎంహెచ్ జిల్లా పరిషత్ ఇక్రీస్ షాట్ ద్వారా విష్ణువర్ధన్, బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :

ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో గురువారం మినీ మేడారం జాతర పనులపై జిల్లా పరిషత్ ఛైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం భక్తుల సంఖ్య పెరుగుతుందని, మినీ మేడారం జాతరకు 4 లక్షల నుండి 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని, జాతరకు రూ. 2 కోట్ల 8 లక్షలు కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని మంత్రి తెలిపారు. మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వం తరపున కల్పించనున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య మినీ మేడారం జాతర నిర్వహణపై అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మేడారంలో భక్తులకు మంచినీటి సదుపాయంతో పాటు ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు మేడారంలో శానిటైజర్‌తో పాటు మేడారం పరిసర ప్రాంతాలను మేడారం గద్దెల వద్ద శుచి, శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేశ్, జడ్పీ వైస్ ఛైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా రైతు సమన్వయం సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డిఆర్ఓ కె. రమాదేవి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, డిపిఓ వెంకయ్య, మేడారం పూజారులు సిద్దబోయిన జగ్గారావు, కాక కిరణ్, సమ్మక్క సారలమ్మ పూజారులు వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

## వామపక్షాల ఏకీకృతే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

విజయం సాధించేందుకు కుటిలయత్నాతలకు పాల్పడుతుందని తమ మాటవినే నాయకులకు అగ్రపీఠం వేస్తూ మాట వినని వారిపై పలు కేసులు బనాయిస్తుందని అన్నారు. అందుకు ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలే నిదర్శనం అన్నారు. మతతత్వ బిజేపీ పార్టీని ఓడించేందుకు బిఆర్ఎస్‌కి మునుగోడులో వామపక్షాలు మద్దతు తెలిపాయని వామపక్షాల మద్దతుతో విజయం సాధ్యమైందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపీ వ్యతిరేక పార్టీలకు తమ మద్దతు ఉంటుందని, అది బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీనా అనేది ఎన్నికల వేల నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధిక శాతం బిఆర్ఎస్‌తోనే దోస్తీ ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వామపక్షాల కంచుకోట అని ఇక్కడ గెలుపు ఓటములు నిర్ణయించేది ఉభయ కమ్యూనిస్టులే అన్నారు. ఉమ్మడి జిల్లా 10 సీట్లను గెలిచే సత్తా వామపక్షాలకు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క సత్తుపల్లిలో మాత్రం గెలుపుపై అనుమానం వ్యక్తం చేశారు. జిల్లాలో బిజేపీ ఓటు బ్యాంకు లేదని, అయినా ఆ పార్టీ గెలుపు కోసం తహతహలాడుతుందని, అందులో భాగంగా బలమైన నాయకులకు ఎరవేస్తుందని అన్నారు. ఓటు బ్యాంకు లేని బిజేపీ అంతలా పాకులాడితే బలమైన ఓటు బ్యాంకు నాయకత్వం ఉన్న సీపీఐ, సీపీయం పార్టీలు పరిస్థితి అర్థం చేసుకోవాలని అన్నారు. బిజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భద్రాచలం నుండి ఆంధ్రాలో కలిసిన పిచుకలపాడు, గుండాల, కన్నాయిగూడెం గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని అన్నారు. భద్రాచలం రావాలంటే సరిహద్దు గ్రామాలు ఆంధ్రాలో ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గుడుల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై బిజేపీకి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా నిర్వాసితులు అవుతున్న కోరెగడ్డ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వద్దిపేట చెక్ డ్యాంకు ప్రత్నామాయ్యయంగా సీతమ్మసాగర్ ఎగువున సుబ్బంపేట వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. అదేవిధంగా తాలిపేరు ఎగువున చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టి తిప్పాపురం, ఉయ్యాలమడుగు, చెలిమెల తదితర గ్రామాలకు సాగునీరు అందించాలని అన్నారు. పోడుభూముల వ్యవహారంలో ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని సర్వేల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. కేవలం సర్వే చేసి గిరిజనుల్లో ఆశలు రేపిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోకపోవడం విచారం అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీపీఐ ఉమ్మడి జిల్లాల కార్యదర్శిలు భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్డగర్ల తాతాజీ, సీపీఐ మండల కార్యదర్శి నూపా పొతయ్య, మండల సహాయ కార్యదర్శి కొంగూరి రాము పాల్గొన్నారు.

## ఇద్దరు మావోయిస్టు కొరియర్లు అరెస్టు

### -200 మీటర్ల పొడువైన కార్డెక్స్‌వైర్‌బండిల్, 12 లీటర్ల సామర్థ్యం గల 10 ప్రెషర్ కుక్కర్లు స్వాధీనం

### -వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల పట్టణ శివారులోని లక్ష్మికాలనీలో పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, 141 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీలలో ఇద్దరు నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్లను గుర్తించి అరెస్టు చేశారు. వారిని విచారించగా చర్లకు చెందిన పల్లపు సమ్మయ్య, పల్లపు సత్యవేణిలుగా తేలిందని, వీరు గత రెండు సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం డివిజన్ కార్యదర్శి ఆజాద్ దళానికి కొరియర్లుగా పనిచేస్తూ మావోయిస్టు పార్టీకి అవసరమయ్యే నిత్యావసర వస్తువులను, పేలుడు పదార్ధాలను సరఫరా చేస్తున్నారని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాంపురం, కొండపల్లి, భీమారం సంతలలో కూరగాయల వ్యాపారం చేస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ దళ నాయకులతో పరిచయం పెంచుకుని మావోయిస్టు పార్టీకి సానుభూతి పరులుగా ఉంటూ కొరియర్లుగా వ్యవహరిస్తున్నారని ఏఎస్పీ రోహిత్ రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల ప్రకారం వీరు ఇరువురు, మరి కొంతమంది వ్యక్తుల సహాయంతో కార్డెక్స్‌వైర్ మందు పాతరలు తయారు చేయడానికి అవసరమయ్యే ప్రెషర్ కుక్కర్లు, విధ్వంసకర పేలుడు పదార్ధాలను తయారు చేయడానికి అవసరమేయ్య రసాయనిక పదార్ధాలను నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చేరవేస్తున్న క్రమంలో వీరు పోలీసులకు పట్టుబడ్డారని తెలియజేశారు. వీరి వద్ద నుండి 200 మీటర్ల పొడువైన కార్డెక్స్‌వైర్‌బండిల్, 12 లీటర్ల సామర్థ్యం గల 10 ప్రెషర్ కుక్కర్లు, పేలుడు పదార్ధాలు తయారు చేయడానికి అవసరమయ్యే వివిధ రసాయనిక పదార్ధాలను, వాటిని తరలించడానికి ఉపయోగిస్తున్న వారి ట్రాక్టర్, ట్రాలీని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. అరెస్టు కాబడిన నిందితులు ఇద్దరిని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్టు నందు ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా మావోయిస్టు పార్టీకి సహకరిస్తూ వారితో సంబంధం ఏర్పరచుకునే ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అదుపు తప్పి పది అడుగుల లోతులో పడిపోయిన కారు

*కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

అదుపు తప్పి 10 అడుగుల లోతులో కారు పడిపోయిన సంఘటన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుండి బయ్యారం వైపు వెళ్లుతున్న కారు అదుపు తప్పి లోయలో పడిపోయింది. మండల పర్యటనలో ఉన్న ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా



రామచంద్రనాయక్ దాన్ని గమనించి ట్రాక్టర్ తెప్పించి కారును బయటకు తీపించి వారిని క్షేమంగా పంపించడం జరిగింది. ఈ విషయంలో డాక్టర్ రామచంద్రనాయక్ చూపిన ప్రత్యేక చొరవ,

కృషి, పట్టుదలను వారు ప్రశంసించి కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి. రవి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కమల, గడ్డి శ్రీను, ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మండల నాయకులు మాలోత్ బావుసింగ్, లావుడియా వినోద్ పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*

గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ కలెక్టరేట్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రాజకీయ నాయకుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. గోదాంలో ఉన్న అగ్నిమాపక నియంత్రికలను, సీసీ కెమేరాలను ఈవీఎం, వీవీప్యాట్లను ఆయన పరిశీలించారు. తనిఖీ అనంతరం ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీ రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంఎ రాజు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 9,14,245 మంది ఓటర్లు

*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*

జిల్లా ఓటరు తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ 9,14,245 మంది ఉన్నట్లు ప్రకటించారు. వీరిలో పురుషులు 4,45,797 మంది ఉండగా, మహిళలు 4,67,414 మంది, థర్డ్ జెండర్లు 34 మంది మొత్తం కలిపి 9,14,245 మంది ఉన్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఎన్ఆర్ఐలు 42 మంది, సర్వీస్ ఓటర్లు 729 మంది ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఓటర్లు తుది జాబితాను ప్రకటిస్తూ ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించినట్లు ఆయ పేర్కొన్నారు.

## దేవాదాయశాఖా మంత్రిని కలిసిన జెడ్పీ చైర్మన్

*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*



దేవాదాయశాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయ చైతన్య సదస్సుల నిర్వహణపై సమీక్ష

*కొత్తగూడెం లీగల్, జనవరి 5 - ప్రభాతవార్త:*



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నల్సా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమన్వయంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించేందుకు జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ ఆధ్వర్యంలో సమీక్షించారు. గ్రామాల్లో వ్యవసాయానికి సంబంధించిన వివాదాలు, తగాదాలు లేకుండా ఏయే విషయమైనప్పటికీ తగాదాలు జరగకుండా న్యాయ సహాయం చేసేందుకు వారికి చట్టాల ద్వారా అందే సహాయ సహకారాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లెందు డివిజన్లలో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమీక్షలో కలెక్టర్ అనుదీప్, లీగల్ సర్వీసెస్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, డీఎస్పీ వెంకటేశ్వరబాబులు పాల్గొన్నారు.

## గిరివికాస్ ద్వారా రైతులకు ఎంతో లబ్ధి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ట్రైకార్ గిరివికాస్ ద్వారా నిరుపేదలైన ఆదివాసీ గిరిజన గ్రామాలలో రైతులు 100 శాతం సబ్సీడీతో రుణాలు పొంది తద్వారా లబ్ధి ద్వారా లబ్ధిపొందవచ్చునని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. పెద్దఆర్లగూడెం గ్రామంలో గురువారం గిరివికాస్ ద్వారా మంజూరు చేసిన విద్యుత్ మోటార్‌లను, పంటపొలాలను పరిశీలించాడు. ప్రభుత్వం ద్వారా 100 శాతం సబ్సీడీతో రుణాలు పొందిన రైతులు తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలన్నారు. లక్ష్మీనగరంలో ఉన్న కే. రేగుబల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 40 లక్షల రూపాయలతో నిర్మించిన చిక్కియూనిట్‌ను పరిశీలించి యూనిట్ ద్వారా తయారు చేస్తున్న పల్లీపట్టి విధానాన్ని పరిశీలించారు. గ్రూప్ మహిళలు 10 శాతం కంట్రీభూషన్, 30 శాతం బ్యాంకు లోన్, 60 శాతం సబ్సీడీతో యూనిట్‌ను నడిపిస్తున్నామని, ఇక్కడ తయారు చేసిన పల్లీపట్టిని ఇతర ప్రాంతాలకు, ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు పంపిణీ జరుగుతుందని యూనిట్ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం శంకర్‌రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్. సురేష్, సీటివో రాంబాబు, నిమ్మగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఏపీయం హేమంతిని, జేడియం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలు మంత్రి దృష్టికి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి, పలువురు నాయకులు గురువారం మంత్రి పువ్వాడను ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మంత్రి పువ్వాడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మండలంలోని అంతర్గత రహదారుల నిర్మాణాలు కొరకు నిధులు కేటాయించాలని, డబుల్‌బెడ్‌రూంల నిర్మాణం పూర్తి అయినా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహప్రవేశాలు చేయించాలని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. మంత్రి స్పందిస్తూ అంతర్గత రహదారుల నిర్మాణాలకు అంచనాలు సిద్దం చేసుకుని పంపితే కేసిఆర్‌తో చెప్పి నిధులు మంజూరు చేపిస్తానని వారికి హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలంతా కలిసి కృషి చేయాలని మంత్రి నాయకులకు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ. జానిపాషా, బొల్లి వెంకటరావు, మడకం రామారావు, సోడి తిరుపతిరావు, తునికి కామేశ్వరరావు, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, కొత్త మల్లేష్, పొడియం సుబ్బారావు, కూసం సావిత్రి, జిలకర్ర గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాత్రికేయులు కృషి చేయాలి

*పినపాక ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాత్రికేయులు కృషి చేయాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ పిలుపునిచ్చారు. వార్త 2023 క్యాలెండర్‌ను ఎంపీపీ గుమ్మడి గంధీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీస్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా వార్త దినపత్రిక కృషి చేస్తుందన్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వెలుగులో ఎప్పటికప్పుడు తీసుకువచ్చి ప్రజలను చైతన్యపరచడానికి పాత్రికేయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కటకం గణేష్, వార నరసింహారావు, పినపాక ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, ఉపాధ్యక్షులు వార్త పినపాక మండల రిపోర్టర్ కట్టా శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సనప భరత్, ప్రెస్‌క్లబ్ సభ్యులు బొగ్గం రమేష్, సోలం వినయ్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## భక్తి శ్రద్ధలతో రామనామ సంకీర్తన



*కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

కామేపల్లి లో భక్తి శ్రద్ధలతో గురువారం రామనామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలోరామనామ సంకీర్తన, హనుమాన్ చాలీసా ప్రచారకులు పొన్నపల్లి శర్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆయా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు గొట్టుపర్తి నాగభూషణరావు, ఎరుగు సైదులు, నాగుబండి హనుమంతరావు, కేసగాని శ్రీనివాసరావు, కేసగాని నాగేష్, మేకల నాగేశ్వరావు, ఆరుద్ర బ్రహ్మం, శివాలయం అర్చకులు బుజ్జియ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను అభినందించిన ఎంఇవో

*కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు అభినందించారు. మండల స్థాయిలో జరిగిన ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళాలోతెలుగు, ఆంగ్లము సబ్జెక్టులకు సంబంధించి ద్వితీయ, తృతీయ బహుమతులు రావడంతో వారిని అభినందించారు. ప్రశంసాపత్రాలను కూడా అందజేశారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికిచేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జర్పల దేవసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో డ్రాగాన్ ఫ్రూట్స్ పెంపకానికి శ్రీకారం

*కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

కొమ్మినేపల్లి నర్సరీలో డ్రాగాన్ ఫ్రూట్స్ పెంపకానికి గురువారం సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి, ఎంపిడివో పివిఎస్ఎస్ గుప్తా, ఎంపివో జివిఎస్, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు శ్రీకారం చుట్టారు. స్టంప్స్ నాటి పెంపకాన్ని ప్రారంభించారు. హరిత, అభివృద్ధి, ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ దుర్గాజ్యోతి తెలిపారు. తమ కృషికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ సిబ్బంది, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, మండల పరిషత్ సిబ్బంది ఐల వెంకటసత్యనారాయణ చారి పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో వ్యక్తికి ఆరునెలలు జైలు శిక్ష

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం చెల్లని చెక్కు కేసులో ఆరు నెలలు జౌలు శిక్ష రూ. 4,00,000 కాంపన్సేషన్ తీర్పు ఇచ్చినది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి .. అన్నెం వెంకటేశ్వర్‌రెడ్డి, భద్రాచలం మైనేని నటరాజ్ జగదల్ పూర్ నుండి భద్రాచలంలో వ్యాపారం నిమిత్తం వచ్చాడు. ఈ క్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డికి చెక్కు ఇచ్చి నటరాజ్ రూ. 4,00,000 తీసుకున్నాడు. గడుపు తీరినాక చెక్కును బ్యాంకులో డిపాజిట్ చేయగా బౌన్స్ అయ్యింది. సదరు వెంకటేశ్వర్‌రెడ్డి లాయర్ డి. రాము అడ్వకేట్ ద్వారా కేసును కోర్టు నందు ఫైల్ చేయించారు. ఆ కేసు 2016 నుండి వాదోప వాదనలు జరిగిన అనంతరం ముద్దాయి మైనేని నటరాజ్‌కి సదరు కోర్టు ద్వారా అరునెలలు జైలు శిక్ష రూ. 4 లక్షలు కంపెన్సేషన్ తీర్పు ఇస్తూ గురువారం నుండి మరో రెండు నెలలలోపు డబ్బు కట్టని పక్షంలో మరో మూడు నెలలు శిక్షను విధించినది.






# రామయ్య సేవలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు దేవస్థానం ఈవో శివాజీ భాజా భజంత్రీలు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం దగ్గర దర్శనం చేసుకున్న అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు అందించి దేవస్థానం విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ బృందం సభ్యుడు రాజ్‌కుమార్, ఎస్‌ఓ సురేష్‌బాబు, ఏటిడిఒ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో బక్కెట్లు, పారిశుద్ధ్య పనిముట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు (బాలు) ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల నిమిత్తం గురువారం పారిశుద్ధ్య సామాగ్రిని పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలో ఉన్న సీఎస్ఐ పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాల, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, జడ్.రేగుబల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో బక్కెట్లు, చీపుర్లను స్థానిక సర్పంచ్, పాఠశాల సిబ్బందికి అందించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య పనులకు అవసరమైతే గ్రామపంచాయతీని సంప్రదించాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు.

## పిఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా వరప్రసాద్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా కేవీఆర్ వరప్రసాద్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఆర్‌టీయూ మండల సర్వసభ్యసమావేశం ప్రధాన కార్యదర్శి పి.హెచ్చింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వరప్రసాద్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వరప్రసాద్ మాట్లాడుతూ .. పిఆర్‌టీయూ అధిష్ఠానం తనతో నమ్మకంగా ఈ పదవిని అప్పగించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం పిఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పిఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంపూడి దశంబాబు, ఎన్నికల అధికారిగా టీ.మోహన్‌బాబు, పర్యవేక్షించగా పలువురు పిఆర్‌టీయూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజేపీ డివిజన్ స్థాయి బూత్ కమిటీల సమావేశాన్ని జయప్రదం చేయండి

సారపాక ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు సాయి శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జనవరి 7వ తారీకు మణుగూరు స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే పినపాక నియోజకవర్గం బూత్ కమిటీల అధ్యక్షులు సమావేశం పినపాక నియోజకవర్గం పాలక్ దేవరకొండ బిజెపి సీనియర్ నాయకులు లాలునాయక్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశం జరుగుతుందని,కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని బూతుల అధ్యక్షులు సమావేశానికి రావాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాంనాయక్, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, పార్లమెంట్ కన్వీనర్ మునుకు శ్రీనివాస్‌రెడ్డి, మోరంపల్లి బంజర సర్పంచ్, భూక్య దివ్యశ్రీ, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భూక్య వెంకట్‌నాయక్, పాలెం రవీందర్‌రెడ్డి, వెలిశెట్టి రామారావు, దుప్పటి సురేష్, బిజ్జం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సీతయ్య, త్రినాధరావులకు ఘనస్వాగతం పలికిన చర్ల బిజేపీ నాయకులు

చర్ల, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన పాలక్‌గా ఎనికైన మహబూబాబాద్ జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు యాప సీతయ్య, భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గొల్లకోటి త్రినాధరావు గురువారం చర్ల విచ్చేసారు. చర్ల బిజెపి మండల నాయకులు పోడియం భరత్ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, గూనూరి రమణ, రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా నాయకులు చెరుకూరి సతీస్, ఇర్పా సుబ్బారావు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌కుమార్, స్థానిక బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై యాపా సీతయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## గోదావరి వరద బాధితులకు ఇండ్లు మంజూరు చేయాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంవహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 10 గల ప్రభుత్వ భూమిలో గోదావరి ముంపు వరద బాధితులకు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని 144 రోజులు నుండి నిరసన నిరవధిక దీక్షలు చేస్తున్నారు. గురువారం ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పెద్దగొని ఆదిలక్ష్మి, జక్కం కొండలరావు, ముత్యాల సత్యనారాయణ, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ నాయకులు కొండపనేని కృష్ణయ్య, బండ్ల మునెమ్మ పాల్గొన్నారు.

## సిపిఐ డివిజన్ కార్యదర్శిగా రావులపల్లి

చర్ల ప్రభాతవార్త:




సిపిఐ డివిజన్ కార్యదర్శిగా రావులపల్లి రాంప్రసాద్ నియమితులయ్యారు. గురువారం చర్లలో సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకే ఎజెండా ముందుకు సాగుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతల అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పోడు సాగుదారులు అందరికీ పట్టాలు ఇవ్వాలని సర్వేల పేరుతో కాలయాపన తగదన్నారు. భద్రాచలంలో ఈ దఫా ఎర్రజెండా ఎగరడం ఖాయం అన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో మాదిగల సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంత మాదిగల సమస్యలు పరిష్కరించాలని దళిత సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు ముద్దా పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ .. తరతరాలుగా తాత ముత్తాతల కాలం నుండి ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మాదిగలకు భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించాల్సిన 15 శాతం రిజర్వేషన్ అమలు కాక అలాగే భూములకు ఎటువంటి హక్కులు లేక ఎటువంటి అభివృద్ధికి నోచుకోక జీవచ్ఛవాలు మాదిరిగా జీవిస్తున్నామని మాదిగలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు తప్ప .. ఇంటిపై, వ్యవసాయ భూమిపై హక్కు లేకుండా చేస్తున్నారని, మా సంక్షేమం మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నాయని అన్నారు. ఎటువంటి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి లేక ఈ జాతి ఏజెన్సీలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ మాదిగల పట్ల వివక్ష చూపకుండా మమ్మల్ని కూడా మనుషులుగానే గుర్తించి, ఈ ప్రాంతంలో భారత రాజ్యాంగం ప్రకారం అమలు అయ్యేటటువంటి రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఏజెన్సీ మాదిగల అభివృద్ధి కోసం వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం రథయాత్ర ప్రారంభిస్తున్నామని, ఈ పోరాటానికి ఏ రాజకీయ పార్టీలు అయితే మద్దతు ఇస్తాయో వారికే మా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిక పోగు ధర్మరాజు, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ కంటేకేశవ్, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు గురిజాల వెంకటేశ్వర్లు, రాజమ్మ, పుల్లమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ నివారించే వ్యాధి: కలెక్టర్ కె. శశాంక

కురవి, జనవరి 05, (ప్రభాతవార్త): క్యాన్సర్ ప్రాణాంతకమే అయిన నివారించే వ్యాధి అని ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బలపాల గ్రామంలో బంజారా హిల్స్‌కు చెందిన రోటరీ క్లబ్ ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్, హైద్రాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నలుగురు డాక్టర్లతో కలిసి 10 మంది టెక్నీషియన్లు మొత్తంగా 14 మంది మొబైల్ వాహనంతో క్యాన్సర్ స్కానింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ అనగానే ప్రాణాంతకమైన వ్యాధిగా విస్తృత



ప్రచారంలో ఉందని, ఎంతోమంది నిర్లక్ష్యంతోనే ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆరోగ్యం మీద అత్యంత శ్రద్ధ అవసరమని తొలిదశలోనే దానిని గుర్తించి వైద్యం పొంది రక్షింపబడిన వారు ఎంతోమంది ఉన్నారన్నారు. అదేవిధంగా క్యాన్సర్ ప్రధానంగా గర్భసంచి, రొమ్ము, నోటి వంటి మూడు విభాగాలకు సోకుతుందని, తొలిదశలోనే దానిని గుర్తించి మంచి వైద్యం తీసుకుంటే తప్పనిసరిగా తగ్గిపోతుందన్నారు. బలపాల గ్రామంలో 75 మంది క్యాన్సర్ బాధితులను గుర్తించారని వారిని స్కానింగ్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై అపోహలు పెట్టుకోరాదని మొహమాట పడకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించాలని తద్వారా కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఉపవైద్యాధికారి ఉమా గౌరి, ప్రభాకర్ రావు, ఎంపీవో రవీందర్, డిపివో సాయిబాబా, డిటి రఫీక్, సర్పంచ్ ముండ్ల ప్రమీల రమేష్, ఎంపీటీసీ పిట్టల రమణ, వైద్యులు దేవరపల్లి కేశవరావు, శ్వేత, ప్రభాకర్ రెడ్డి, సౌజన్య, స్రవంతి, సుధీర్ నాయక్, ఆశాలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం ద్వారా నిఘా



మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త): సమాజంలో మహిళలతో పాటు విద్యార్థినులకు షీటీం, భరోసా సెంటర్ ద్వారా నిఘా ఉంటుందని సిసిఎస్ సిఐ మోహన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో భరోసా సెంటర్, సైబర్ క్రైమ్, షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ మాట్లాడుతూ పిల్లలు ఇతర వ్యక్తుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ చదువు పట్ల నిర్లక్ష్యం చూపకుండా పట్టుదలతో చదివినట్లయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ మధ్య కాలంలో మహిళలతో పాటు బాలికల పట్ల అనేక సంఘటనలు జరుగుతున్నాయని వీటన్నింటిని నెమరు వేసుకుంటూ చదువుకోవాలని ప్రతి విద్యార్థిని తల్లిదండ్రుల కష్టనష్టాలను గుర్తించుకొని చదివినట్లయితే భవిష్యత్తులో మీకు కూడా అలాంటి ఇబ్బందులు కలగవన్నారు. ప్రేమ పేరుతో మోసపోకుండా ధైర్యంతో ముందుకు సాగుతూ పోకిరీల పట్ల ఏదైనా సమస్య వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు కుటుంబ సభ్యులకు తెలియచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు గత కొన్ని సంవత్సరాల క్రితం మన కుటుంబీకులు అవలంబించిన సంప్రదాయాలను తెలుసుకోవాలని అప్పుడే మనకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడుగు నర్సయ్య, ఏఎస్సై ఆనంద్, సైబర్ టీం సభ్యులు శ్రీకాంత్, పార్వతి, ఊర్మిళ, సుప్రజ, జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలా గొప్పది



మహబూబాబాద్ రూరల్, జనవరి 05, (ప్రభాతవార్త): సమాజంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలా గొప్పదని రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో పిఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు పడుతున్న తపన మరువలేనిదని ఈ విద్యా సంవత్సరం కూడా మరింత సమర్థవంతంగా పనిచేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని విద్యలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేవిధంగా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు సంక బద్రీనారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, మండలాధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ నాయక్, మురళీధర స్వామి, గుగులోతు హేల్యా నాయక్, మహ్మూద్ అలీ, కనకయ్య, ఉమాదేవి, శ్యామలాదేవి, గాయత్రి, గీత, సుజాత, సునీత, శంకర్ నాయక్, వెంకట రమణ, వెంకన్న, నర్సింహారావు, పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌ను పరామర్శించిన జెడ్పీటీసీ శారద



మరిపెడ, జనవరి 05, (ప్రభాతవార్త): మోకాలికి శస్త్రచికిత్స హైద్రాబాద్‌లో చేయించుకొని తన స్వగృహమైన చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చేరుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గురువారం బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తానంచెర్ల పరిధిలోని ప్రజాప్రతినిధులతో పాటు జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సత్కారంలో నాయకులు ముఖేష్, వీరభద్రం, లింగు స్వామి, శ్రీను, అంజి, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి సేవలు అభినందనీయం



మరిపెడ, జనవరి 05, (ప్రభాతవార్త): వైద్యాధికారి సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రవిని శాలువాతో కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ దావఖానాలపై రోగులకు నమ్మకం కల్పించే విధంగా గర్భిణీలకు ఉచితంగా నార్మల్ డెలివరీలు చేయడం హర్షనీయమన్నారు. వారు స్థానికంగా ఉండి రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోగులకు అందుబాటులో ఉండి సేవ చేయడం ఆయనకు వృత్తిపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ సన్మానంలో జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సత్యనారాయణ రెడ్డి, బాలాజి, శంకర్, ముఖేష్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## మిర్చి పంటపై శాస్త్రవేత్తల క్షేత్ర పరిశీలన

కురవి, జనవరి 05, (ప్రభాతవార్త): మండలంలోని నేరడ శివారు బాల్య తండాలో బెంగుళూరు, హైద్రాబాద్ నుండి వచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం మిర్చి పంటను క్షేత్ర పరిశీలన చేసి అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మిర్చి పంటను నాశనం నల్లి నివారణ కోసం రైతులు బేవేరియా, లేకానిసిలియన్, బ్యాసిల్లస్, సూడోమోనాస్ లాంటి జీవ శిలీంద్రాలను వాడటం వల్ల చాలా వరకు ఉదృతి తగ్గుతుందని తెలిపారు. రైతులతో వీటిని పిచికారి చేయించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవణప్ప, రచన, మిథున్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీదేవి, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖాధికారి కె.సూర్యనారాయణ, ఉద్యానవన



అధికారి మహేష్, మాలతి, భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఏవో వీరాసింగ్, శోభన్ బాబు, అనిత శ్రీ, పాల్గొన్నారు.

## జామండ్లపల్లిలో రోడ్డు సౌకర్యం కల్పించాలి



మహబూబాబాద్ రూరల్, జనవరి 05, (ప్రభాతవార్త): గత కొన్ని సంవత్సరాల క్రితం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జామండ్లపల్లి ప్రాంతంలో ఉన్న కాలనీలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో అధికారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ మాట్లాడుతూ గత 21 సం॥ల క్రితం ప్రభుత్వం 42 ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికి ఆ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ఉమ, లక్ష్మి, సంతోష్, వెంకట నర్సయ్య, వెంకన్న, భద్రమనంమ, అరుణమ్మ, వెంకటమ్మ, కళమ్మ, మదార్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, పాల్గొన్నారు.

## టెన్త్ ప్రత్యేక తరగతులు



## సమర్థవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్, జనవరి 05, (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు భిక్షం గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల విద్యాశాఖ అనేక సమస్యలు ఎదుర్కొంటుందని వెంటనే ప్రభుత్వం స్పందించి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వీరభద్రం, ప్రసాద్, ప్రమోద్ కుమార్, శ్రీనాథ్, డేవిడ్ రాజ్,



రాజేష్, ఏసిజి మండుల శ్రీరాములు, బుచ్చయ్య, పాల్గొన్నారు.

## జైలు సూపరింటెండెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 05, (ప్రభాతవార్త): బదిలీపై వెళ్తున్న మహబూబాబాద్ సబ్‌జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్‌కు జైలు అధికారులు గురువారం జిల్లా కేంద్రంలో జైలు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత నాలుగేళ్లుగా వృత్తి పట్ల సేవానిరతి, అంకిత భావంతో జైలుకు సేవలందించిన నర్మెట చంద్రశేఖర్ బదిలీపై ఇల్లందు సబ్‌జైలుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో జైలు సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు, జవాన్లు, ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రతి ఉద్యోగికి స్థాన చలనం తప్పదన్నారు. పనిచేసినన్ని రోజులు మనం నిర్వర్తించిన బాధ్యతలు, మన నీతి నిజాయితీలే మన విలువలను తెలియచేస్తాయన్నారు. మనం ఎక్కడ విధులు నిర్వర్తించినా అందరికీ స్ఫూర్తిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు భిక్షపతి, రవీందర్, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, నారాయణ, అహ్మద్, నిరంజన్, శిరిప్రసాద్, రవి,




# నీటితొట్టెలో పడి చిన్నారి మృతి





*చంద్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త:* మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన కుంజ రామకృష్ణ కుమార్తె కుంజా శాన్వీ (20 నెలలు) ప్రమాదశాత్తు నీటి తొట్టెలో పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మద్దుకూరు గ్రామానికి చెందిన కుంజా రామకృష్ణ - కృష్ణవేణికి మొదటి సంతానంగా అబ్బాయి, రెండో సంతానంగా అమ్మాయి ఉన్నారు. గురువారం రామకృష్ణ బందువుల శుభకార్యానికి అన్నపురెడ్డిపల్లి మండలం కొండాయిగూడెం వెళ్లారు. తమ కూతురిని రామకృష్ణ తల్లి వద్ద ఉంచి వెళ్లడంతో చిన్నారి ఆడుకుం టున్న క్రమంలోనే పక్కన ఇంట్లో భూమి లెవల్‌లోనే ఉన్న నీటి తొట్టిలోనే ప్రమాద శాత్తు పడిపోవడంతో అదే సమయంలో పాప కనిపించకపోవడంతో వెతికిన నానమ్మకు నీటి హౌస్‌లో పడి ఉన్న చిన్నారిని చూసి కేకలు వేసింది. అక్కడే ఉన్న వారు వచ్చి పాపను బయటికి తీసి చూడగా అప్పటికే స్పర్శ లేకపోవ డంతో తల్లిదండ్రు లకు సమాచారం అందించారు. ఇంటికి చేరు కున్న రామ కృష్ణ దంపతులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి చిన్నారిని తీసుకెళ్లారు. పాపను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెంది నట్లు నిర్ధారించారు. అప్పటి వరకు తమ కళ్లముందే ఉన్న చిన్నారి కొన్ని గంటల వ్యవధిలోనే మృతి చెందిన వార్త తెలియడంతో గ్రామ ంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తన్నూరు కిరణ్ కుమార్ దశదిన కర్మలు ఈ రోజు జరగడం అదే రోజు పాప మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

# బీజేపీ శక్తికేంద్రాల ఇంచార్జిల సమావేశం

*జూలూరుపాడు, జనవరి 5 - ప్రభాతవార్త:*



జూలూరుపాడులో బీజేపీ శక్తి కేంద్రాల ఇంచార్జిల సమావేశాన్ని నిర్వహించారు. మాజీ పార్లమెంట్ మెంబర్, మాజీ మంత్రివర్యులు ధరావత్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. వారిని బీజేపీ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ నెల 7వ తేదీన ప్రతీ అసెంబ్లీ కేంద్రంలో పోలింగ్ బూత్ సభ్యుల సమ్మేళ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రసంగిస్తారని, ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి బూత్ కమిటీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, విద్యాసగర్, శ్యాం రాథోడ్, నున్నా రమేష్, నెల్లూరు కోటేశ్వరరావు, కొవ్వూరు నాగేశ్వరరావు, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, రమేష్, కంచి సోమయ్య, భూక్యా రవి, వందనపు సుబ్బు, కిరణ్‌లు పాల్గొన్నారు.

# పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*



రానున్న రోజుల్లో ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధునాతన సౌకర్యాలతో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. జిల్లాలో ఆయన విస్త్రతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకుశంకుస్థాపన చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో రూ.41 లక్షలతో ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులతో పాటు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ అనుదీప్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో గద్దల రమేష్ జన్మదిన వేడుకలు

*పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ జన్మదిన వేడుకలను కేటీపీఎస్ సీ కాలనీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడు కాపా శ్రీనివాసరావు, మధు, భూక్యా గిరిప్రసాద్, అభిమానుల సమక్షంలో ఆయనతో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలి

**- కారణం చూపకుండా తిస్కరించడం సరికాదు**

**- టీడీపీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్**



*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:* జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీవోనంబర్ 76 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల్లో కొద్దిమందికి మాత్రమే పట్టాలు క్రమబద్ధీకరించారని, మిగిలిన వారికి ఇళ్లు ఉండి, ఇంటినంబర్లలో పన్ను చెల్లిస్తున్నారని, అందరికీ పట్టాలు ఇవ్వాలని టీడీపీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్ అన్నారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధరఖాస్తు చేసుకున్న వారిలో కొంత మంది ధరఖాస్తులను అసలు కారణం ఏంటో కూడా తెలపకుండానే తిస్కరించడం సరికాదన్నారు. 2009 తర్వాత సుమారు 2 వేల మందికి పట్టాలిచ్చి మిగిలిన 8 వేల మందిని తిస్కరించడం ఏంటని ప్రశ్నించారు. మరలా ధరఖాస్తు చేరసుకోమని అధికారులు కోరినందున మరలా 5 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారని, వీరిలో కొంత మందికి పట్టాలు ఇచ్చి 2500 ధరఖాస్తులను మరలా తిస్కరించారన్నారు. సొంత ఇళ్లు ఉండి, ఇంటి పన్నులు చెల్లిస్తున్న వేలాది మందికి క్రమబద్ధీకరణ ఫీజు, రెండు, మూడు సార్లు సర్వే కోసం చెల్లించారని, కానీ అధికారులు మాత్రం కావాలనే ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు పట్టాలు తిస్కరించిన వారికి మరలా ఒక అవకాశం కల్పించి వారికి పట్టాలు మంజూరు చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చేంత వరకు టీడీపీ తరపున పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బీవీ రమణారావు, వేముల శ్రీనివాస్, కోటయ్యలు పాల్గొన్నారు.

# ప్రకృతి హరితదీక్షలో భాగంగా వంద మొక్కలను నాటిన ఎంవీఐ

*కొత్తగూడెం టౌన్, జనవరి 5 - ప్రభాతవార్త:* పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి హరితదీక్షను చేపట్టి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ పాఠశాల, కళాశాలల్లో గురువారం టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో వంద మొక్కలను నాటారు. పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్ కూడా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాసరావు, మొక్కల రాజశేఖర్, సీడీపీవో కనకదుర్గ, ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసాగర్ సీడ్స్‌వారి సరికొత్త మిరప వంగడం షైన్ 119

*చంద్రుగొండ, జనవరి 5 - ప్రభాతవార్త:* వివిధ వైరస్‌లు అధిగమించి రైతులను ఆత్మహత్యల నుంచి బయట పడేసేందుకు శ్రీసాగర్ సీడ్స్ షైన్ 119 అనే రకం వంగడాన్ని రైతులకు అందించడంతో ఈ ఏడాది ఆ రకం వాడి అధిక దిగుబడి రాబోతున్న చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామానికి చెందిన భూక్యా లాలు అనే రైతు ఈ సంవత్సరం మూడెకరాలు మిర్చిని షైన్ 119 అనే రకాన్ని సాగు చేయడంతో విపరీతమైన పూత వచ్చి కాయలు కాయడంతో గురువారం జూలూరుపాడు మండలానికి చెందిన సీతారామ ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ సాగర్ సీడ్స్ కంపెనీ వారు ఐదు మండలాల రైతులతో మంగయ్యబంజర గ్రామంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ క్షేత్రానికి ఐదు మండలాల నుంచి ఆ మిరప చేను చూసి అందుకు 1500 నుంచి 2000 మంది రైతు సోదరులు రైతు ప్రదర్శన క్షేత్రంలో పాల్గొన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, మురళిజ రైతులకు ఆ కంపెనీ షైన్ 119 వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు దంపతులను నూతన వస్త్రాలను బహుకరించి శాలువాలతో ఘనంగా పలువురు సన్మానించారు.



# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** పాత పాల్వంచ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధులను ఎంపీటీసీలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీల సమస్యలపై విన్నవించారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, ఎంపీటీసీలు తరాల రాంమూర్తి, భూక్యా స్వాతి, శకుంతల, వాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పాలిటెక్నిక్ డిస్ట్రిక్ట్ ఇంటర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను గురువారం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుంచిగౌరవ వందనం స్వీకరించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 8 పాలిటెక్నిక్ కళాశాలలు ఈ గేమ్స్‌లో పాల్గొన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఈవెంట్స్ అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. తొలిరోజు పోటీల్లో గెలుపొందిన టీములకు శుక్రవారం ఫైనల్స్ పోటీలు ఉంటాయన్నారు. మొదటి, రెండవ స్థానాలు సాధించిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డీవైజీఎం హరినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



## పాల్వంచ వార్త

## ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో అధికారులు, సిబ్బందిని ఆమెను సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఏపీవో రఘుపతి, టీఏలు అనీల్, ఆస్మా, ఈసీ పిల్లి నాగరాజు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఆఫీస్ సబార్డినేట్స్, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌తో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## మంత్రి ఆశీస్సులు తీసుకున్న ఎంపీపీ

**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి పుట్టినరోజు సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. కొత్తగూడెంలో జరిగిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. తన పుట్టినరోజు సందర్భంగా మంత్రి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## వంద మొక్కలు నాటిన సర్పంచ్

**పాల్వంచ రూరల్, జనవరి 5 - ప్రభాతవార్త:**




మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో సర్పంచ్ గద్దల రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని వార్డుల్లో గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం వంద మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఎఫ్ఏ శంకర్, ఉప సర్పంచ్ వెంకట నర్సమ్మ, వార్డు సభ్యులు తాళ్ల శ్రీలత, కో ఆప్షన్ సభ్యురాలు లక్ష్మీదేవి, పూర్ణ, వెంకటేష్, వెంకటయ్య, బాబు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

### -ఎమ్మెల్యే మెచ్చాకు వినతి

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని పంచాయతీల్లో పంచాయతీ జూనియర్ కార్యదర్శులుగా నియమించబడి నాలుగేళ్లు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి రెగ్యులర్ జరగలేదని, తమను రెగ్యులర్ చేసేలా ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జూనియర్ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రొబేషన్ పిరియడ్ పూర్తిచేసుకుని నాలుగుళ్లేగా పనిచేస్తూ ప్రభుత్వం ఆదేశించిన పనులన్నింటినీ విజయవంతంగా చేస్తున్నామని, మా రెగ్యులర్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో 20 పంచాయతీల జూనియర్ కార్యదర్శులు ఉన్నారు.

## ఎర్రగడ్డ సమ్మక్క సారక్క జాతర కమిటీ సమావేశం

**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** మండలంలోని గౌతంపూర్ పంచాయతీ ఎర్రగడ్డలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ ప్రెసిడెంట్ సంపత్‌రావు ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యుత్, వాటర్, పరిశుభ్రత పనులు, జాతర నిర్వహణకు సంబంధించిన విషయాలపై తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, ఎండీ రజాక్, గట్టయ్య, గోపు కుమార్, రవీందర్, గొగ్గెల శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నాకు తెలియకుండానే పట్టాభూమిలో క్రీడా మైదానం ఏర్పాటు చేశారు

### -పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళా రైతు

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్యాలంపాడులో తనకు ఉన్న 5.10 కుంటల భూమిలో తెలియకుండానే పంచాయతీ కార్యదర్శి జ్యోతి కొంతమేర భూమిలో క్రీడా మైదానం ఏర్పాటు చేసిందని ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో మహిళా రైతు పూకే గంగమ్మ గురువారం ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులో తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, అందులో పెద్దకుమారుడు మృతిచెందాడని, చిన్నకొడుకు పూకే నర్సింహారావు ఉన్నాడని తెలిపింది. నా కుటుంబం మొత్తం ఇదే భూమిపై ఆధారపడి జీవిస్తున్నానని, తనకు తెలియకుండా తన భూమిలో నిర్మించిన క్రీడామైదానం తొలగించి నా పట్టా భూమిని నాకు అప్పగించాలని తన కొడుకుతో కలిసి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

## పీహెచ్‌సీలో వైద్యాధికారులను సన్మానించిన సిబ్బంది

**సుజాతనగర్, జనవరి 5 - ప్రభాతవార్త:**



సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ముఖ్యంగా క్షయవ్యాధి సంబంధించి ఎలా సంభవిస్తుంది, నివారణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న చికిత్స గురించి ఆశా కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా జనవరి 18 నుంచి జరగబోయే కంటివెలుగు కార్యక్రమం గురించి ప్రతీ గ్రామ పంచాయతీ స్థాయిలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అర్హుల జాబితా ప్రణాళిక తదితర విషయాల గురించి ఆశా కార్యకర్తలకు, పీహెచ్‌సీ సిబ్బందికి వివరించారు. పీహెచ్‌సీని సందర్శించిన వైద్యాధికారులు పర్మానాయక్, డాక్టర్ రమేష్‌లను శాలువ కప్పి సన్మానించారు. హెచ్‌ఈవో, పీహెచ్‌ఎన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా

*ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :*

ములకలపల్లిలోని రైతువేదిక వద్ద గురువారంం కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతులమీదుగా 64 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద తల్లిదండ్రులు యువతుల పెళ్ళిళ్లకు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో కల్యాణలక్ష్మి, షాధీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ పథకాలతో ఎందరో నిరుపేద కుటుంబాల్లో తల్లిదండ్రులు ఆడబిడ్డలకు పెళ్ళిళ్ల చేసి ఆనందంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమంతో పాటు అన్నివర్గాల ప్రజలకు సమప్రాధాన్యత ఇస్తున్నారని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంతో పాటు దేశం కూడా పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం



మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన సిద్దెల అన్వేష్‌కు దళితబంధు యూనిట్ కింద కారు మంజూరు కావడంతో ఆ వాహనాన్ని ఎమ్మెల్యే నడిపి అనంతరం లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం జగన్నాధపురంలోని ఓ వివాహవేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీవో లక్ష్మయ్య, ఆర్ఐ తారాచంద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీలు సున్నం సునీత, మెహరామణి, సర్పంచ్‌లు కుంజా నాగమణి, కీసరి శ్రీను, వాడే నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు పామర్తి వెంకటేశ్వర్లు, కోమళ్ల దుర్గాప్రసాద్, అమర్‌నాథ్, పాలకుర్తి ప్రసాద్, పువ్వాళ్ల మంగపతి, చందర్‌రావు, సాయి, తాటి ప్రవీణ్, కొండవీటి రాజారావు, కొమరయ్య పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీ ఉత్తిదేనా?

**మూడేళ్లుగా అందని రాయితీ**

**వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న మహిళలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏళ్లుగా వడ్డీ రాయితీ ఊరిస్తూనే ఉంది.రాయితీ నిధులు విడుదల చేశామని ఇప్పుడు.. అప్పుడు అంటూ చెబుతున్నారు.అది అందని ద్రాక్షగానే మారింది.ఫలితంగా మహిళలు వడ్డీ భారాన్ని మోయాల్సి వస్తుంది.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు అడగగానే ఇస్తున్నారు.ఇస్తున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారు.అంతా బాగానే ఉన్నా తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీ రాక మహిళలు అర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కరకగూడెం మండల పరిధిలో 411 మహిళా సంఘాలు ఉండగా 5500కు పైగా మహిళలు



సంఘసభ్యులుగా ఉన్నారు.ప్రతి నెలా పొదుపు చేయటం బ్యాంకులు ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవటం, ఇంటి అవసరాలకోసం రుణాలు తీసుకున్నారు. ఏటేట బ్యాంకులకు ఉన్న పరిమితిని బట్టి రుణాలు ఇస్తున్నారు.గతేడాది కడా 8.5కోట్ల వరకు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇన్ని కోట్లు రుణాలు ఇస్తున్నా మహిళల నుంచి బ్యాంకర్లు వడ్డీ,అసలు వసూలు చేస్తున్నారు. మహిళల నుంచి వసూలు చేసిన వడ్డీకి ప్రభుత్వం బ్యాంకుకు రాయతీ చెల్లిస్తే బ్యాంకర్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేసేవారు.మూడేళ్లుగా వారికి వడ్డీ రావటం లేదు.దాదాపు ఈ మూడేళ్లలో పినపాక కరకగూడెం ఉమ్మడి మండలాల్లో మండలంలో దాదాపు కోటికి రూపాయలదాక రావాల్సి ఉంది. ప్రభుత్వం ఇచ్చే రాయితీ విడుతల చేస్తే తమకు ఎంతో ఉపయోగ పడుతుందని వారు పేర్కొంటున్నారు

**రుణాలపై విముఖత**

సెర్ప్ ఆద్వర్యంలో అడగగానే రుణాలు ఎంతైనా ఇస్తున్నారు. తీసుకున్న రుణాలకు వడ్డీ 13 నుంచి 15 శాతం మేరా బ్యాంకులను బట్టి వసూలు చేస్తున్నాయి.వడ్డీ లేని రుణం అని చాలా మంది మహిళలు అవసరం లేకున్నా తీసుకుంటున్నారు. తీరా రుణాలకు వడ్డీ రాయితీ రాక పోవటంతో కొందరు విముఖత చూపుతున్నారు.సంఘం సమావేశాల్లోనూ వడ్డీ రాయితీపై అడుగుతున్నా అధికారులు సైతం మాట్లాడటం లేదు.ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే వడ్డీ వస్తుందని.. ఆలస్యమవుతుందని అధికారులు సమాధానం ఇస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక కార్యచరణ

**- జిల్లా కలెక్టర్ భాగస్వామ్యం కోరుతూ నిధుల విడుదలకు లేఖ**

**- వేగనియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**- మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు గురువారం ప్రభాతవర్తకు ప్రత్యేకంగా తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలోని అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం నుంచి ములుగుజిల్లా మంగపేట మండలం వరకు మణుగూరు సబ్‌డివిజన్ సరిహద్దు ఆర్అండ్‌బీ రహదారిపై ప్రతిరోజు చోటుచేసుకుంటున్న వివిధ రోడ్డు ప్రమాదాలపై గడిచిన మూడేళ్లుగా అందిన సమాచారం మేరకు నివేధిక రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులసంఖ్య పెరుగుతున్న దృష్ట్యా రోడ్డు రద్దీని నివారించేందుకు, వాహనదారులు వేగ నియంత్రణ చేపట్టేందుకు




వినియోగించాల్సి నటువంటి మౌళికవసతులపై దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్చరికబోర్డులు, వేగనియంత్రణ కోసం వాడుతున్న ఆధునిక స్టడ్ ఏర్పాట్లు తదితర అంశాలపై నిధుల విడుదలకు గాను రూ.1.15కోట్లు నిధులు అవసరముందని గుర్తించామన్నారు. ఈ మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌తో పాటు ములుగుజిల్లా కలెక్టర్ కూడా నివేధిక అందించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంస్థలను ఇందులో భాగస్వామ్యం చేస్తూ వారి మూలంగా పెరిగిన రద్దీని వారి ద్వారానే నియంత్రిం చడంతో పాటు సదరు సంస్థల నుంచి రోడ్లు ప్రమాదాల నివారణకు ప్రత్యేక నిధులు రాబట్టేలా రానున్న కాలంలో మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహిం చబోతు న్నామన్నారు. లారీ యజమానులు, ఆర్టీసీ, సింగరే ణి, బీటీపీఎస్‌లతో పాటు ప్రభుత్వయంత్రాగాన్ని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించి వారివద్ద నుంచి సలహాలు, సూచనలు తీసుకొని రోడ్డు ప్రమాదాల భారి నుంచి పలువురిని రక్షించే ప్రయత్నం చేయబోతున్నామన్నారు. ముఖ్యంగా రోడ్ల ఆక్రమణలతో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న చిరువ్యాపారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా రవాణా వ్యవస్థను మెరుగుపరచ బోతున్నామన్నామని ఆయన తెలిపారు.

# రూ.2 కోట్లతో బీటీ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన

*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం గణేష్ టెంపుల్ నుంచి ప్రగతినగర్ వరకు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు విస్తరణ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు, వనమా రాఘవేందర్‌రావు, కలెక్టర్ అనుదీప్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీపీలు శాంతి, సోనా, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, గణేష్ టెంపుల్ గుడి చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ల, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మండల వైద్యాధికారిణిని మర్యాద పూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం,జనవరి 05,ప్రభాతవార్త.*



మండల వైద్యాధికారిణిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సంకీర్తనను గురువారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ అధినేత,శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు

**-ఘటనపై విచారణ చేపట్టిన ఏటిడివో**

*పినపాక, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవ్వడమే కాకుండా ఓ ప్రైవేటు విందు కార్యక్రమాల్లో పాల్గొన్న విషయం వార్త పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా ఐటిడిఏ పీవో విచారణకు ఆదేశించడం జరిగింది. అసిస్టెంట్ ట్రైబల్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్ నరసింహారావు గురువారం విచారణ జరపడం జరిగింది. ఈ విషయమై ఏటిడివో నరసింహారావును వివరాలు అడగగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులపై విచారణ జరపడం జరిగిందని విచారణలో సేకరించిన సమాచార వేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఎవరైనా బాధ్యతారహితంగా ప్రవర్తించినట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే లైన్ భూ సేకరణకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ప్రభాతవార్త

కొండపల్లి(విజయవాడ) నుంచి కాజీపేట సెక్షన్ వరకు 3వ రైల్వేలైన్ విద్యుద్ధీకరణ ఏర్పాటుకుగాను ఖమ్మం జిల్లాలో అవసరమగు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం అర్బన్ మండలంలో 3వ రైల్వే లైన్ భూ సేకరణ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక నర్తకి థియేటర్ వద్ద, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద ప్రాంతాన్ని కాలినడకన ట్రాక్ వెంబడి సారధినగర్, బురహాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో కోల్పోతున్న ఇండ్లు, కట్టడాలను కలెక్టర్ పరిశీలించారు. రైల్వే లైన్ ఇక్కడి వరకు వస్తుంది, ఎంతమేర భూ సేకరణ అవసరం ఉంటుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే గేటు వద్ద నుంచి ట్రాక్‌పై నుడుచుకుంటూ వెళ్లి ట్రాక్ పక్కనున్న నీటి నిల్వలు ఎలా తొలగించాలి, డ్రయినేజికి సమస్యలు తలెత్తకుండా ఏఏ చర్యలు చేపట్టాలని



అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ శిబిర కార్యలయం భూ సేకరణలో ఎంతమేర నష్టం వటిల్లుతుందో అడిగి తెలుసుకున్నారు. ఏఏ కట్టడాలు, ఇతరాలు ప్రభావితం అయ్యేది సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్ట మాట్లాడుతూ.. కొండపల్లి(విజయవాడ) నుంచి కాజీపేట జంక్షన్ వరు మూడో రైల్వే లైన్ విద్యుద్ధీకరణ ఏర్పాటుకుగాను జిల్లాలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాలకు చెందిన 30 గ్రామాల నుంచి 117.19 ఎకరాల భూ సేకరణలో భాగంగా ఖమ్మం అర్బన్ మండలంలోని ఖమ్మం రెవెన్యూ గ్రామం నందు సుమారు 1.10 ఎకరాలు, బురహాన్‌పురం రెవెన్యూ గ్రామం నందు 1.16 ఎకరాల భూమి సేకరణ చేపట్టాల్సి ఉందన్నారు. కలెక్టరన పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, రైల్వే డివిజనల్ ఇంజనీర్ టి సూర్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ఆర్ అండ్ బి ఏఈఈ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ అధికారులు వసుంధర, వికాస్, సంతోష్, రెవెన్యూ అధికారులు జి శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# హలో జర్నలిస్ట్.. చలో హైదరాబాద్

## రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

## టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) మహాసభలను విజయవంతం చేయండి

ఖమ్మం ప్రభాతవార్త

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూ(టీజేఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభల వాల్‌పోస్టర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 8న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు అదేవిధంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పదో ప్లీనరీ హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు జీఎంఆర్ కన్వెన్షన్‌లో జరుగనున్నాయి. రాష్ట్ర మహా సభలను విజయవందం చేయాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర



రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన రాష్ట్రం.. మన యూనియన్ పేరుతో జరుగు తున్న రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జనవరి 8న హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభం కానున్న రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇదే మహాసభలో మరో రెండు రోజులు జనవరి 9,10న రాష్ట్ర నాయకత్వానికి సంబంధించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) 10వ ప్లీనరీ జరుగనుందని తెలిపారు. 8న జరిగే రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీగా హైదరాబాద్‌కు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, కెవి షేక్ జానీపాషా, బిక్కి గోపి, సాయి, మందుల ఉపేందర్, కెమెరామెన్లు నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న దూరాచారాన్ని నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## -తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్

భద్రాచలం, ప్రభాతవార్త :

సమాజంలో ఆడపిల్లలకు వివక్షకు గురి అయ్యే వరకట్న దురాచారాన్ని నిర్మూలించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని దానిలో ముఖ్యంగా పుట్టిన పిల్లల దగ్గర నుండి పెద్దయ్యే వరకు వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తు వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించడానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం ఐటిడిఏ వైటీసీలో ఏర్పాటు చేసిన గిరిజన మహిళా టీచర్ల వాయిస్ ఫర్ గర్ల్స్ మూడు రోజుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి కొన్ని సూచనలు ఇస్తూ అట్టడుగున ఉన్న గిరిజన కులాలల్లో వేషం భాష సాంప్రదాయాలకు చాలా పెద్దపీట వేస్తారని ఇప్పటికి గ్రామాలలో ఈ ఆచారాలను




కొనసాగిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఆశ్రమం పాఠశాల వసతి గృహాలు ఈఎంఆర్ఎస్ పాఠశాల, గురుకులాలు నెలకొల్పి వారి విద్యకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు మానసిక ధైర్యం పెంపొందించడానికి మానసిక పరిస్థితి బాగుండటానికి సమాజంలో మార్పు వచ్చినట్లే వారిలో కూడా చైతన్యం రావాలని అందుకు అమ్మ పాత్రలో ఉన్న టీచర్లు వారిని మీ పిల్లల్ని చూసుకున్నట్లే వారిని కూడా చూసి చైతన్య వంతులుగా చేసి పైకి వచ్చేలా చూడాలని ముఖ్యంగా సమాజంలో జరుగుతున్న పరిస్థితులను అవగతం చేసుకుని ధైర్యంగా ఎదుర్కోవడానికి ప్రతి విషయంలో అవగాహన కల్పించి మనోధైర్యాన్ని బోధించాలని అలాగే విలువైన గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని ఆడపిల్లల వారి యొక్క మానసిక స్థితిగతులు ఎలా ఉంటుందో గమనిస్తూ ఉండి వారికి ఆరోగ్య సూత్రాలు పాటించేలా చూడాలన్నారు. అనంతరం వైటిసిలో తీసుకుంటున్న విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ విద్యార్థులు జీవనోపాధి పెంపొందించుకోవడానికి జీవితాన్ని బాగు చేసుకోవాలని అనానరు. అలాగే పై చదువులు చదవడానికి ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, రమణయ్య, జీసిడిఓ అలివేలు మంగతాయారు, జేడీఎం హరికృష్ణ, శిక్షకులు, విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# హార్వెస్ట్ కరస్పాండెంట్‌కు ఎడులీడర్ అవార్డు

ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త :




బ్రెయిన్ ఫీడ్ ఇటటిక్స్ ఎక్స్‌ఫో 10వ కాన్ఫరెన్స్ హైదరాబాద్ హైటెక్స్‌లో ఈ నెల 4,5వ తేదీలలో నిర్వహించారు. కాన్ఫరెన్స్ ప్రారంభదినోత్సవ సభకు ముఖ్య అతిథిగా రా ష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్, గౌరవ అతిథితులుగా రామకృష్ణమఠ్ అధ్యక్షులు స్వామి బోధమయా నంద హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్‌కి ఎడులీడర్ అవార్డు 2023ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందించారు. తదనంతరం జరిగిన మయిలా పూజాక్రాఫ్ సక్సెస్ మంత్రాస్ అండ్ మ్యూజింగ్ పుస్తకావిష్కరణకు రవిమారుత్ పాల్గొన్నారు. 5వతేదీన భారతదేశంలోటాప్ 500 స్కూల్స్ కి ఇచ్చే అవార్డ్స్‌ను ఖమ్మం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్‌విద్యా సంస్థల ప్రిన్సిపాల్ ఆర్ పార్వతీరెడ్డి అందుకున్నారు.

# రెజోనెన్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

ఖమ్మం విద్యావిభాగం ప్రభాతవార్త :




నూతన సందర్భంగా రెజోనెన్స్ విద్యాసంస్థల క్యాలెండర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రెజోనెన్స్ విద్యాసంస్థల ఖమ్మం జిల్లాలోనే ఎంతో మంది విద్యార్థులను ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దిందని అన్నారు. ఈ విద్యాసంస్థల మరింత అభివృద్ధి పదంలో నడుస్తూ విద్యార్థులను ఉన్నతమైన శిఖరాలు అధిరోహించేలా ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, భాస్కరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమం అభినందనీయం

## -ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

గ్రీన్‌భద్రాద్రి వారి ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి సంస్థ గత 11 సంవత్సరాల నుండి పచ్చని భద్రాద్రే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తుందని, రోడ్లకు ఇరువైపులా కాలనీలో వారు నాటిన మొక్కలే ఈ రోజు వృక్షాలుగా మారి, భద్రాచలం చాలా పచ్చదనాన్ని సంతరించుకుందని, ఈ సంవత్సరం కొత్తగా ఎక్కడైనా మొకకలు నాటే అవకాశం లేదో అక్కడ కుండీలలో మొక్కలు పెంపకం అనే కార్యక్రమం అభినందనీయమని, నా వంతు సహకారంగా 30 కుండీలతో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, పర్యావరణ పరిరక్షణకై భద్రాచలం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి హరిత భద్రాద్రిని సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షుడు కామిరెడ్డి కృష్ణార్జునరావు, గౌరవ అధ్యక్షుడు గోళ్ళ భూపతిరావు, తుమ్మలపల్లి సతీష్,కుశిని భాస్కరరావు, కుశిని జ్యోతిప్రియాంక తదితరులు పాల్గొన్నారు.




# ప్రతికార్యకర్త పార్టీ బలోపేతానికి శ్రమించాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*



ప్రతికార్యకర్త సీపీఐ పార్టీ బలోపేతానికి శ్రమించాలని, కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన పినపాక నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలో సీపీఐకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. ప్రతికార్యకర్త గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లా నాయకులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలో సీపీఐ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఈ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ భాగస్వామ్యం కీలకంగా ఉందన్నారు. ప్రతిగ్రామంలో పార్టీ సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గసభ్యులు కామటం వెంకన్న, మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, లక్ష్మీనారాయణ, అక్కి నర్సింహారావు, ఎస్కే సర్వర్, సోందె కుటుంబరావు, అనంతనేని సురేష్, వేర్పుల మల్లికార్జున్, పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహరాచారి, పద్మనాభరాజు, కొంగర సతీష్ పాల్గొన్నారు.

## శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో అన్నదానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*



మణుగూరు మండల కేంద్రంలోని శ్రీశిరిడీసాయిబాబా ఆలయంలో గురువారం ప్రముఖ కాంట్రాక్టర్ పీవీచారి, కృష్ణవేణి ధంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, కత్తి రాము, వాసు, వల్లభనేని నాగేశ్వరరావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన గన్నీబ్యాగ్‌లను సరఫరా చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*



రైతులు పండించిన వరిధాన్యం కల్లాల్లోనే రాసులుగా ఉన్నాయని, సమయానికి గన్నీబ్యాగులు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని జిల్లా అధికారులు వెంటనే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో రైతుల కల్లాల్లో వడ్ల రాసులను పరిశీలించారు. అక్కడ రైతులు సంచుల కొరత బాగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు ఫోన్‌చేసి మాట్లాడి సంచులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వడ్లు తూర్పారబట్టడానికి కరెంటు సౌకర్యం సరిగ్గాలేదని రైతులు చెప్పడంతో వెంటనే విద్యుత్‌శాఖ డీఈకి ఫోన్‌చేసి సమస్య పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా సూచించారు. కుంజా రంగయ్య, వాగబోయిన ఈశ్వర్, కారం నాగేంద్రబాబు, ముల్క నరేష్, కట్కూరి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సాంబ, కట్టా నర్సింహం, దొడ్డపనేని మధుకుమార్, పొనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 పంప్‌సెక్షన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం కొత్తకొండాపురం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ.నాసర్‌పాషా, మల్లయ్య, రామం, పుల్లయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, నరేష్, వినోద్, నరేందర్, శ్రీనివాస్, అభిలాష్, మోసిన్, సందీప్, రాము, చేతన్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీల విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదంచేయాలి

*అశ్వాపురం,జనవరి 05,ప్రభాతవార్త.*

భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు ఈ నెల 7న నిర్వహించే పోలింగ్ బూత్ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ పాలక్‌గా నియమించిన దేవరకొండకు చెందిన కేతావత్ లాలూ నాయక్ పిలుపునిచ్చారు.గురువారం పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన మొండికుంటలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మణుగూరులో నిర్వహించే బూత్ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా హాజరై మాట్లాడుతారని,నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటి మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి,పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్,జిల్లా కార్యదర్శి బత్తుల రామకృష్ణ,బీఎంఎస్ నాయకులు భూక్యా వెంకటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాటి చంద్రశేఖర్‌రావు,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి,కొండాబత్తుల మార్కండేయులు,కొల్లు దేవయ్య పాల్గొన్నారు.



## అగ్నిబాధిత కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం

*అశ్వాపురం,జనవరి 05,ప్రభాతవార్త.*




మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన గుంజాల కృష్ణ కుటుంబ సభ్యులను గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు ధనసరి సూర్య పరామర్శించి, తనవంతు సాయంగా బియ్యం,నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,కొండాబత్తుల ఉపేందర్,గుత్తికొండ పాములు, బచ్చు వెంకటరమణ,రహీంఖాన్,చెంచల రాము, సందీప్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, నర్సింహారావు, మానాది సైదులు,గుర్రం చెన్నయ్య,ముప్పు మహేష్, ఓరుగట్ల వెంకటేశ్వర్లు,దానూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో**

**బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్:** అశ్వాపురం ఆధ్వర్యంలో 5వేల రూపాయల నగదు,25కిలోల బియ్యం,దుస్తులు,వంటసామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంతెన రత్నాకర్,కమటం నరేష్,క్లబ్ సభ్యులు ఛార్టర్డ్ ప్రెసిడెంట్ గాదె కేశవరెడ్డి,సజ్జ శ్రీను,సింగం శ్రీధర్,వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

**జనంకోసం మనం ఆధ్వర్యంలో**

బాధిత కుటుంబానికి జనంకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదు,వంటపాత్రలు,దుస్తులు అందజేశారు.భద్రాచలం పట్టణానికి చెందిన దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్ దంపతులు 50కిలోల బియ్యం,మొండికుంట గ్రామీణ వైద్యులు సుభాని 1000రూపాయలు అందజేశారు. మల్లెల మడుగు సర్పంచ్ కోడి క్రిష్టవేణి,సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు పూనాటి పాపయ్య,గ్రామస్తుతలు ఐలయ్య,పాపయ్య పాల్గొన్నారు.

## 11వ వేతన ఒప్పందం కార్మికుల విజయం

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*

11వ వేతనఒప్పందం కార్మికుల విజయమని వేతన కాలపరిమితి 5సంవత్సరాల కాలంలో 19శాతం వేతనం పెరుగుదలతో కార్మికులకు మంచిలాభం చేకూరుతుందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీకేఓసీ2 వద్ద జరిగిన పిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ జాతీయ కార్మికసంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపు మేరకు 12శాతం పెరుగుదల అన్న మేనేజ్‌మెంటు 19శాతానికి వచ్చిందన్నారు. ఇది జాతీయసంఘాల కృషి, కార్మికుల విజయమని, కలిసికట్టుగా పోరాడితే హక్కులు వస్తాయన్నారు. వేజ్‌బోర్డులో మిగతా అంశాలైన అలవెన్సు, ఇంక్రిమెంట్లు, పెర్క్స్, ప్రమోషన్ పాలసీలు, లీవ్‌లు, ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీలపై చర్చలు, ఒప్పందాలు జరగాల్సి ఉందన్నారు. ఏదేమైనప్పటికీ 19శాతానికి పెరుగుదల ముమ్మాటికీ కార్మికుల విజయమేనన్నారు. నజీరుద్దీన్‌బాబా, రామనర్సయ్య, ఆవుల నాగరాజు, శ్రీనివాస్, రమణ, పాపారావు, హుస్సేన్, కుమారస్వామి పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:
చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు అన్నారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఐపిఎల్ హరిప్రియ కప్పు క్రికెట్ పోటీలను ఆర్గనైజర్ జాటోత్ నరేష్‌నాయక్ క్రీడా నిర్వహణలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని అంతేకాకుండా క్రీడలు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కూడా అనుకూలిస్తాయని ప్రతి ఒక్కరికీ క్రీడలపై ఆసక్తి ఉండాలని,ఇల్లందు నియోజకవర్గంలో అణిముత్యాలు లాంటి క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు బానోత్ రామనాయక్, బానోత్ కిషన్ నాయక్, సర్కిల ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ భూక్య శ్రీనివాస్, ఆంతోటి రాకేష్, కాలే అభినయ, ఆర్గనైజర్స్ జాటోత్ నరేష్, టి.ప్రవీణ్, బి. సందీప్, వినోద్, బి.హేమంత్, పోలీస్‌సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణ



టేకులపల్లి, ప్రభాతవార్త:
మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్‌లో వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఒక రోజు శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మంతెన విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తారీఖు నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం, విధి విదానాలపై, ఊపిరితిత్తులకు సోకే వ్యాధులైన క్షయ,న్యూమోనియా, బ్రోంకైటీస్, స్వైన్ ఫ్లూ, కరోనా తదితర వ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి సనవత్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ అధికారి సీతమ్మ, పబ్లిక్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు,గుజ్జ విజయ, వీసం శకుంతల, వైద్యసిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త
జగన్నాధపల్లి గ్రామం కొత్తతండాలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పశువుల కోసం వాడే గడ్డి వాములు ప్రమాదవశాత్తు అగ్నిరవ్వ చలరేగి గడ్డివాములు కాలిపోయాయి. ఫైర్ ఇంజన్ సహాయంతో, స్థానికుల సహాయంతో మాటలు అదుపు చేశారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బిర్రు రాజు

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త
యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షునిగా మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన బిర్రు రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ తరుపున పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందున అదిష్టానం గుర్తించి నన్ను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నియమించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్‌రావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమకాంత్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొక్కల ప్రమోద్ కృతజ్ఞతలు తెలిపారు.

## 10న హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనతో టీఎస్‌కెకె (టాస్క్), కలర్ స్కై టెక్నాలజీస్ సహకారంతో ఇల్లెందులోని ప్రజాభవన్‌లో హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్ల హరిప్రియా ఫౌండేషన్ చైర్మన్ హరిసింగ్ నాయక్ తెలిపారు. జాబ్‌మేళాలో పదో తరగతి చదివిన వారి నుంచి పై చదువులు, చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగు అవకాశం లక్ష్యంగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో గల నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హరిప్రియ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిలివేరి సత్యనారాయణ, చపురుపల్లి శ్రీనివాస్, సయ్యద్ జానీపాషా, మనోహర్ తివారి, తాతా గణేష్, గంగావత్ లక్ష్మణ్, బొమ్మెర్ల వరప్రసాద్, గిన్నారపు రాజేష్, సీతారాంలు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, అధికారులు తమ సీపీఆర్ఎంఎస్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. రెన్యూవల్ చేసుకోని వారికి ఉచిత వైద్య సేవలు నిలిపి వేయబడతాయని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే ప్రక్రియ డిజటలైజ్ (ఆన్లైన్) చేయడం జరిగిందని, పెన్షన్ కొరకు ఎలాగైతే జీవన్ ప్రమాణ పోర్టల్‌లో లైఫ్ సర్టిఫికెట్ పొందుపరుచుతామో, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు లైఫ్ సర్టిఫికెట్ కూడా అదే విధంగా జీవన్ ప్రమాణం పోర్టల్‌లోనే సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ కొనసాగిస్తూనే గతంలో ఉన్న ఆఫ్లైన్ ప్రక్రియ కూడా యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్లు రెన్యూవల్ చేసుకోకపోతే ఈనెల 1 నుంచి సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు చెల్లదని జీఎం వివరించారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిపి

రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త
రాయపర్తి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2023 పిఆర్‌టియు టీఎస్ నూతన క్యాలెండర్‌ను గురువారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సామల పట్టాబి, మండల అధ్యక్షుడు సమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల చిట్ల శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, స్వామి, రాజయ్య, పద్మావతి, ప్రభాకర్, దేవేందర్, రోజారాణి, శర్వ, నవమణి, లక్ష్మీకోమల, ఫర్హాతునిసా, ఎమ్మార్సీ సిబ్బంది యాకయ్య, రమేష్, స్వర్ణ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



రాయపర్తి, జనవరి 5, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం హన్మకొండలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో జగన్నాథపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు డబుల్‌బెడ్‌రూమ్స్, బ్రిడ్జి నిర్మాణం, మెటల్ రోడ్డు, కల్వార్టు పనులు కావాలని మంత్రి ఎర్రబెల్లిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరి కోసం ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంగునూరి అశోక్‌కుమార్, బద్దం రంగారెడ్డి, అనంతుల కృష్ణారెడ్డి, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లెందు, ప్రభాతవార్త :
పాల్వంచలోని నవభారత్ కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన టేకులపల్లి మండలం సులానగర్‌కు చెందిన దామల్ల బాబురావు కుటుంబ సభ్యుల్ని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బుధవారం పరామర్శించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా, ఇద్దరు ఎమ్మెల్యేలు పాల్వంచలో బాధిత కుటుంబాన్ని, నవభారత్ కంపెనీ యజమాన్యాన్ని పిలిచి మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేశారు. మృతి చెందిన కుటుంబానికి నష్టపరిహారం కింద రూ.17 లక్షలు (ఇన్సూరెన్స్‌తో కలిపి), మృతుని భార్యకు నెలకు పింఛన్ రూ.9 వేలు, మృతుని పాపకు నవభారత్ పాఠశాలలో ఉచిత విద్య అందించడం, నవవభారత్ యాజమాన్యం ఒప్పుకుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ఉండేటి బసవయ్య, బర్మావత్ శివకృష్ణ, బోడ రమేష్, కుమ్మరి గురువయ్య, గ్యార వృద్ధి, కుమ్మరి చౌదరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షునిగా మనోహర్ తివారి



ఇల్లెందు, ప్రభాతవార్త :
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఇల్లెందు పట్టణ అధ్యక్షునిగా మనోహర్ తివారిని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నియమించారు. పట్టణ అధ్యక్షునిగా కొనసాగిని కొక్కు నాగేశ్వరరావు పదవికి రాజీనామా చేయడంతో ఆ ఖాళీని మనోహర్ తివారితో పూడ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మనోహర్ తివారితో పాటు, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లును పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు మెరుగు కార్తీక్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుగులోత్ వెంకటేష్, యువజన విభాగం కార్యదర్శి గిన్నారపు రాజేష్, పట్టణ ప్రచార కార్యదర్శి రాఘవరపు రాకేష్, పాలడుగు శేఖర్, మానుకొండ శ్రీకాంత్, పెద్దినేని రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, మనోహర్, మాడిశెట్టి రాజు, పాషలు పాల్గొన్నారు.

## వడ్లకొండలో సంక్రాంతి సంబరాలు

పర్వతగిరి, జనవరి 5, ప్రభాతవార్త
మండలంలోని వడ్లకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను స్థానిక సర్పంచ్, సర్పంచ్‌లు, ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ప్రారంభించారు. గ్రామంలో మహిళలకు, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపేందుకు ఆటలు పోటీలు నిర్వహించారు. మహిళలు కబడ్డీ, కోకో, పరుగు పందెం ముగ్గుల పోటీ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, మాజీ ఎంపిపి వల్లందాసు రంగయ్య, వార్డు సభ్యులు మనోహర్, మాధవి, కార్యదర్శి సునీల్, గ్రామస్తులు రంగయ్య, కుమార్, సీసీ రమాదేవి, సీఏలు కవిత, ఐలయ్య, మహిళలు పాల్గొన్నారు.

# పేటలో ఎమ్మెల్యే మేనల్లుడి జన్మదిన వేడుకలు





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మేనల్లుడు తాటి ప్రదీప్(దీపు) జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక అమ్మసేవా సదనంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మద్యాహ్నం వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న తిరుపతిరావు (ప్రదీప్ చంద్ర సోదరుడు) విద్యార్థులకు ఎంసెట్‌కు సంబంధించిన గైడ్‌లను ఏర్పాటు చేసి అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా ఆయన విద్యార్థులు అల్పాహారం తినడానికి గాను ప్లేట్‌లు కూడా ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్‌లు కళాశాలకు బీరువాలు, కుర్చీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, బిఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, ముబారక్ బాబ, సత్యనారాయణ, నారం రాజశేఖర్, యుఎస్ ప్రకాషరావు, కలపాల శ్రీనివాసరావు, జనార్ధన్, చిన్ని, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ దీవెనలే బిఆర్‌యస్‌కు రక్ష

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో మెచ్చా



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అవలంభిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను దేశమంతా విస్తరింప జేయాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ స్థాయిలో టిఆర్‌యస్ పార్టీని బియార్‌యస్‌గా విస్తరింపజేశారని, మీ దీవెనలే ఆయనకు శ్రీరామరక్ష అని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వామి అధ్యక్షతన జరిగిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో యంయల్ఏ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 52 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇదివరకు ఎన్నడైనా వ్యక్తి గత ఆర్ధిక లబ్ధి పొందారా అని లబ్ధిదారులను నేరుగా ప్రశ్నించారు. ఇంటికి పెద్దకొడుకులా ప్రతి ఇంట్లో ఉన్న ఆడపడుచులకు అండగా కళ్యాణానికి లక్ష రూపాయలు అందజేయడమంటే మామూలు విషయమా...? ఒక్కసారి ఆలోచన చేయండి అన్నారు. మీ అవసరం ఏర్పడి నప్పుడు తప్పకుండా కెసిఆర్ రుణాన్ని తీర్చుకోవాలని అన్నారు. అంతేగాక రైతన్నలకు రైతుభీమా, దళితులకు దళితబంధు, అర్హులైన వారందరికీ ప్రతినెలా ఫెన్షన్ ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ఉన్న ఖజానా మొత్తం ప్రజా సంక్షేమ పథకాలకే తప్ప స్వార్ధమెరుగని నిస్వార్ధ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కడే అన్నారు. ఎవరో కొందరికీ తాము ఆశించిన రాజకీయ పదవులు రాలేదని విమర్శలు చేస్తున్నారే గానీ, వాస్తవంగా ప్రతి ఒక్కరికీ ఆర్థిక లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క టిఆర్‌యస్ పేరుతో అధికారంలోకి వచ్చిన నేటి బిఆర్‌యస్ పార్టీ యే కదా అన్నారు. ప్రతి పేదింట్లో కళ్యానం చేయాలంటే నరకయాతన పడతారని, నేడు లక్ష రూపాయలు ఉచితంగా అందిస్తున్నారంటే దాదాపుగా ఆ ఇంటి ఆడపడుచుకు ఒక సువర్ణ తాళి కొనుక్కొనే ధైర్యం కల్పించినట్లే కధా అన్నారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిడివో చంద్రశేఖరరావు, సొసైటీ కార్పొరేషన్ ఛైర్మన్ రావు జోగేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, వివిద పంచాయితీల సర్పంచ్‌లు , కో ఆప్షన్ సభ్యుడు బుడే తదితరులు పాల్గొన్నారు. –

# బూత్ కమిటీల ద్వారానే బిజెపి బలోపేతం



దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీల ద్వారానే బలోపేతం అవుతుందని, అందుకు సన్నాహాలను సిద్ధం చేస్తున్నామని అశ్వారావుపేట నియోజక వర్గ పాలక్ ,జాతీయ మాజీ ప్రదాన కార్యదర్శి అమర్‌సింగ్ పవర్ అన్నారు. గురువారం స్థానిక మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7వతేదీన అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయనున్న బూత్ కమిటీ కార్యకర్తల సమావేశానికి బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ పార్టీ అద్యక్షులు నడ్డా వీడియో కాన్పరెన్స్ ద్వారా కార్యకర్తలతో నేరుగా ప్రసంగించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అవినీతి టిఆర్‌యస్ పాలనను అంతమొందించడానికి కార్యాచరణ రూపుదిద్దుతున్నామని అన్నారు. ప్రతి బూత్ కమిటీలో 22 మంది సభ్యులతో కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ సొల్లా పుష్కర్ కుమార్, అసెంబ్లీ ప్రచారి డిజసత్యనారాయణ, నియోజక వర్గ భాద్యులు డాక్టర్ భూక్యా ప్రసాద్,నియోజక వర్గ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఉడతనేని విశ్వేశ్వరరావు,జిల్లా దళితమోర్చా నాయకులు ముత్యాలరావు, రమేష్, చందు, వెంకట్, బాలాజి, గంగరాజు తదితరులు ఉన్నారు.

## వైద్యసేవలను వేగవంతంగా అందించండి



కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యసేవలను ప్రజలకు వేగవంతంగా అందించాలని డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తలు,వైద్యసిబ్బందితో మండల స్థాయిలో నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు.నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.బాధ్యతయుతంగా పనిచేసి అందరికి ఆరోగ్యాన్ని అందించి ఆదర్శంగా నిలవాలని కోరారు.పనితీరును మెరుగుపర్చి ప్రగతిని సాధించాలని కోరారు.అందరికి ఆరోగ్యాన్ని అందించి ప్రభుత్వ ఆశయంను ప్రజల ఆకాంక్షలను నేరవేర్చడం అందరి ధ్యేయంకాలవాలన్నారు.ఈ సమావేశంలో పల్లె దవాఖాణాల వైద్యులు, హెచ్ఇవో బి.దూప్‌సింగ్,హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.రాజు, జె.శ్రీనివాసరావు,వైద్యసిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త నిరసనను విజయవంతం చేయండి

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త: శుక్రవారం జరిగే దేశ వ్యాప్త నిరసనను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఉప్పతల వెంకన్న కోరారు.గురువారం పిహెచ్‌సిఆవరణంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సమ్మెలో స్కీం వర్కర్లు అందరూ పాల్గొనాలన్నారు.ఈ సమావేశంలో హట్కర్‌బుజ్జి,పుష్ప,జయమ్మ,నీల,విజయ పాల్గొన్నారు.

## సిపిఎస్ఈయు క్యాలెండర్ ఆవిష్కరణ

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:



టిఎస్ సిపిఎస్ఈయు క్యాలెండర్‌ను కామేపల్లి తహశీల్ధార్ కోట కిరణ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. యూనియన్ బాధ్యుల విజ్ఞప్తి మేరకు వారితో కలిసిస్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా బాధ్యులు గుగులోత్ మోహన్,ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీరా సుశీలభాయి,సిపిఎస్‌యు ఉపాధ్యాయులు నాగన్న,మాన్సి ంగ్,దివ్య, సునీత,ఇందిరా,భాను ప్రకాష్,ఆశా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.




## వడ్లగూడెం ఆశ్రమంలో మెచ్చా అన్నదానం



దమ్మపేట, జనవరి 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్లగూడెం రంగనాద ఆశ్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మెచ్చా గురువారం ఆశ్రమానికి వెళ్ళి అక్కడ ఉన్న వారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా, ఎస్ఐ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిసుబ్బన్నగూడెంలో పశువైద్య శిబిరం



దమ్మపేట, జనవరి 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని తాటి అశోక్ ప్రారంభించారు. ఈక్రమంలో డాక్టర్ రమేష్ 25 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఖనిజ మిశ్రమాలను అందజేశారు. అదే విధంగా 100 గొర్రెలకు లివర్ టానిక్ ్సను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పిఎంశ్రీ పాఠశాలలను సందర్శించిన ప్రత్యేక బృందం



అశ్వారావుపేట టౌన్, జనవరి 5 ప్రభాతవార్త: పిఎంశ్రీ పథకం ద్వారా మండలంలో ఎంపిక కాబడిన పాఠశాలలను మండల ప్రత్యేక బృందం గురువారం సందర్శించడం జరిగింది. మండలంలోని వినాయకపురం కాలనీ, పిఎస్ నారాయణపురం, యుపిఎస్ నారంవారిగూడెం, దొంతికుంట, నెహ్రూనగర్, అశ్వారావుపేట, బిసి కాలనీ పాఠశాలలను పరిశీలించారు. ఈ పరిశీలనలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్ ద్వారా నింపిన వివరాలు అన్నీ సరైనవా కావా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. పాఠశాల తరగతి గదులు, పాఠశాలలో విన్నూత్న కార్యక్రమాలు, మద్యాహ్నభోజన సదుపాయాలు, డిజిటల్ బోధన వంటి వివిధ అంశాలను పరిశీలించి నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన బృందంలో ఎంఇఓ పి కృష్ణయ్య, నోడల్ అధికారి పుల్లయ్య, జగపతయ్య, మస్తాన్ అలీలు ఉండగా ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఆర్‌పి కటా ట మధు,సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం



వైరా, జనవరి05,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయశర్మ అన్నారు.వైరాలో రిజర్వాయర్ గుట్ట వద్ద గురువారం మత్స్య సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం అధ్యక్షతనజరిగిన మత్స్యకారుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆంజనేయశర్మ మాట్లాడుతూ చేప పిల్లలు పంపిణీ చేసి ప్రభుత్వం ఆర్ధిక చేయూతనందిస్తుందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3కోట్ల పైన ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అర్హత కలిగిన మత్స్య కారినమకుల కుటుంబాలకు సభ్యత్వం కల్పిస్తామని, ప్రతిఒక్కరూ మత్స్యకారినమక సంఘం అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు, రహీం, చాంద్, నర్సింహారావు, రామారావు, ఉద్దండు, జ్ఞానరత్నం, జాన్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రైతుబంధు అందించాలి



వైరా, జనవరి05,ప్రభాతవార్త:

పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతు రైతుబంధు అందించాలని, తేమశాతం సడలింపు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం ఆధ్వరనయంలో గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత జూన్ నుంచి పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతుబంధు జమకావడం లేదని, వైరా మండలంలో 294 మందిరైతులు నూతన పాస్ పుస్తకాలు తీసుకున్నారని, వారందరికీ రైతుబంధు అందేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, సుంకర సుధాకర్,తోట నాగేశ్వరరావు, గాలి అరుణ, తూముసుధాకర్, రమణ, బోడపట్ల రవీందర్, యనమదినద రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకు ప్రారంభించిన చైర్మన్ జైపాల్



వైరా, జనవరి05,ప్రభాతవార్త:

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం మండల ప్రజాపరిషత్ పాఠశాల వైరా త్రాగునీటి సౌకర్యానికి సంబంధించిన నీటి పంపు, వాటరర్ ట్యాంకును వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్నతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, సైదులు, లక్ష్మీ, స్వర్ణలత, రవి, అజిత, అంగన్‌వాడీ స్టాఫ్, మన ఊరు మన బడి పనులను నిర్వహించే కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగులు వితరణ

వైరా, జనవరి05,ప్రభాతవార్త:

వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో వైరాలోని చిరు వ్యాపారులు అయిన వెంకన్న, రమేష్, కాంతమ్మ, బుజ్జి, లక్ష్మీలకు గొడుగులు అందించారు. ఈ సందర్భంగా జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ పేదలకు ఎటువంటి సహాయం అందించడానికి అయిన వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, నున్నా రాము పాల్గొన్నారు.




## రేణుకాచౌదరిని కలిసిన మహిళా ఉపాధ్యక్షురాలు

కారేపల్లి, ప్రభాతవార్త,



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యురాలు రేణుకాచౌదరిని హైదరాబాద్ లోని నివాసంలో గురువారం సింగరరేణి మండలానికి చెందిన టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రాజకీయాలపై ఇరువురు నేతలు సమీక్షించారు. మంజుల మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పరిస్తితి మెరుగ్గా ఉందని గత ఎన్నికల మాదిరిగానే జిల్లాలో అత్యధిక స్తానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందన్నారు. గత 8 ఏళ్ల కాలంలో తెరాస ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధీ ఏమీ లేదని అన్నారు కార్యకర్తలు ధైర్యంగా శక్తివంచన లేకుండా ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల పోరాడాలని సూచించినట్లు చెప్పారు జిల్లాలో గతంలో మాజీ ఎంపి రేణుకాచౌదరి చేపట్టిన అభివృద్ధి పనులుతప్ప ఇటీవల కాలంలో ఎలాంటి పురోగతి లేదన్నారు జిల్లాలో విస్తృతంగా పర్యటించేందుకు మాజీ ఎంపిని ఆహ్వానించినట్లు చెప్పారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముళ్లు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 5

సింగరేణి మండల పరిదిలోని బాగ్యనగర్‌తండాలోని శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయంలో గురువారం అయ్యప్పల ఇరుముళ్ల కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండల బిఆర్‌ఎస్‌పార్టీ మీడియా కోఆర్డినేటర్ రాంకిషోర్‌తోపాటు 70 మంది స్వాములు ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్‌రావు వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు,అజ్మీర వీరన్న, సర్పంచ్ బానోతు కుమార్, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్‌మంగీలాల్, మండల యువజన సంఘం అధ్యక్షులు యర్రబల్లి రఘు, బానోతు కోటీలు అయ్యప ్పస్వాములు వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 5

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగే సభలను విజయవంతం చేయాలని ఆ సంఘ మండల ప్రధానకార్యదరి ్శ మంగీలాల్ కోరారు. కారేపల్లిలో గురువారం ఈ కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికను జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి, టీచర్ల సమస్యలపై అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా పలు సమస్యలపై మహాసభలలో సమీక్షిస్తారని తెలుపుతూ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, శిరీష, కె గంగాధర్, పి రామరావు, నాగలక్ష్మీ, లకపతి, సుధారాణి, జుబేదా, శ్రీదేవి, పుష్పలత సునీల్ పాల్గొన్నారు




## గుడి నిర్మాణానికి సర్పంచ్ దంపతుల వితరణ

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 5



మండల కేంద్ర మైన కారేపల్లిలో గల గంగమ్మ తల్లి అమ్మ వారి ఆలయ నిర్మాణానికి సీతారాంపురం సర్పంచ్ దంపతులు మారు సక్రునాయక్‌లు నిర్మాణ కమిటి సభ్యులు బిఆర ఎస్ నేత ఇమ్మడి తిరుపతిరావుకు రూ. 5116లు గురువారం వితరణగా అందజే సారు. కారేపల్లి నర్సరీ సమీపంలో గంగమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని కమిటి సభ్యులు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు దాతల సహకారంతో భక్తులకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెండు నెలల్లో గుడి నిర్మాణ పనులు పూర్తికావస్తాయన్నారు ఆలయ అభివృద్ధికి దాతలు తమ వంతు సహాయసహకారాలు అందివ్వాలని కోరారు.

## రైల్వే యూనియన్ నూతన కాలెండర్ ఆవిష్కరణ



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 5

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కాలెండర్ పాకెట్ డైరీలను గురువారం యూనియన్ డోర్నకల్ సెక్షన్ అసిస్టెంటు సెక్రటరీ భూక్యా బాలాజీ ఆవిష్కరించారు. కారేపల్లి రైల్వే జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ రైల్వే కార్మికులు,ఉద్యోగులకు పూర్తి సమాచారం అందించే క్రమంలో కాలెండర్ దిక్సూచిగా ఉందని కొనియాడారు రైల్వే కార్మికులకు పనిబారం అధికం అయిందని, డోర్నకల్ ఇల్లందు బ్రాంచ్ లైన్ కీమెన్ బీట లెన్సె తగ్గించాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు శ్రీనివాస , దేవ్‌సింగ , చిన్న, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 5

సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన పాయం బీమయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి స్నేహితులు బియ్యాన్ని గురువారం వితరణగా అందజేసారు. నిరుపేద కుటుంబం కావడంతోపాటు ఆ కుటుంబానికి పరిచయమైన స్నేహితులు అందజేసారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్రునాయక్, ఉప సర్పంచ్‌కోటయ్య, గ్రామపెద్దలు ఎల్లయ్య, స్నేహితులు రమేష్,ప్రేమ్‌సింగ్, కిషోర్, గాంధీ, అన్వేష్, వీరన్న సతీష్, ప్రవీణ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) 2023 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు గురువారం ఆవిష్కరించాడు. మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎంపీడీవో చంద్రమౌళి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ సమక్షంలో 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. టిపిటిఎఫ్ ఉపాధ్యాయుల హక్కులకై నిరంతరం పోరాడుతుందని, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముందుంటుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఏలను, పిఆర్‌సీ ఏరియల్స్, ప్రమోషన్స్, బదిలీలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఉపాధ్యాయులకు ఎన్‌వోసీను వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.రాజు, కే.జోగారావు, బి.రవి, టి.రామకృష్ణ, జే.భద్ర, భాస్కర్, బి.రవి, సిఆర్‌పీలు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు చట్టాలపై అవగాహన



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్ధిని, విద్యార్ధులకు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో చట్టాలు, శిక్షలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీ.ఐ రమేష్ ఆదేశాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ టి.కొమురయ్య విద్యార్ధులతో మాట్లాడుతూ .. సైబర్ క్రైం, డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే వచ్చే అనర్ధాలు కేసులు, చట్టాలు, శిక్షలు తదితర అంశాలపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. నేటి విద్యార్ధులు రేపటి భావి భారత పౌరులని, విద్యార్ధి దశలోనే క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్ధాయిలో స్ధిరపడాలని విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీనివాసరావు, వాలంటీర్లను ఉద్దేశించి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ వైద్యాధికారికి సన్మానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం పీహెచ్‌సీలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డా.పుల్లారెడ్డికి పీహెచ్‌సీ వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, గురువారం సన్మానించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ఇటీవల రెండవ రెగ్యులర్ వైద్యాధికారిగా డా.పుల్లారెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఆశాడే సందర్భంగా వైద్యాధికారిని సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎస్.సాగర్, హెచ్.వీ.ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, పాల్గొన్నారు.

## మొక్కుబడిగా టీఎల్‌ఎం మేళా

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

బోదన పరికరాలతో బోధన విద్యార్ధుల్లో ఆసక్తిని పెంపొందించి అబ్యాసం సులభతరంగా, అర్ధవంతంగా ఉండేలా చేపట్టాల్సిన టీఎల్‌ఎంమేళాను మండలంలోమొక్కుబడిగా నిర్వహించడంపై పలువురు ఉపాధ్యాయులు పెదవి విరుస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు పలు రకాల సామాగ్రితో ఉత్సాహంగా పాల్గొనగా మారికొందరు మధ్యాహ్నానికి ఇంటిబాట పట్టారు.విద్యార్ధులు సాదించాల్సిన సామార్ద్యాలను వెలికితీసే ప్రదర్శననీ ఆర్ధంతరంగా ముగించడం పట్ల విద్యార్ది సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయంలో డిఇఓ సోమశేఖర్‌శర్మ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎంపీపీ మంగీలాల్ చేతుల మీదుగా ప్రారంబిచంఇన ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, సీఎం ఓ రాజశేఖర్, ఏంఈవో బీవి రామాచారి, నోడల్ అధికారిణి వాసిరెడ్డి జ్యోతి పరిశీలించారు.

## పోడు సాగులో ఉన్న వారందరికీ హక్కు పత్రాలివ్వాలి



**పెనుబల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

పోడు సాగులో ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ హక్కు పత్రాలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, స్వంత స్ధలం ఉన్న వారి ప్రతి ఒక్కరికి కూడా రూ. 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రని మానుకోవాలని, ఉపాధి హామీ చట్టంలో తెచ్చిన మార్పులను రద్దు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లును వెంటనే విడుదల చేయాలని, కేరళ ప్రభుత్వం ఇస్తున్నటువంటి రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం, రాజనేని మంగమ్మ, మండల కమిటీ సభ్యులు పోతిని సత్యనారాయణ, కుంజా రాములు, పదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం పాఠశాలను సందర్శించిన డిఇవో



**తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 5**

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ గురువారం సందర్శించి పిల్లల అభ్యాసన సామర్ధ్యాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్ధులకు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావడం, రోజు జరిగే ప్రత్యేక తరగతులు, మారిన పరీక్ష పత్రాలపైన అవగాహన కల్గి ఉండాలన్నారు. పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసారు. మొక్కల పెంపకం నిర్వహణపైన ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి రమేష్, ప్రాధమిక పాఠశాల హెచ ఎం సరోజిని, మాదినేని నరసింహారావు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటో కారు ఢీ - ఇద్దరికి గాయాలు



**చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:**

మండలంలోని నందాతండా తోళ్ల ఫ్యాక్టరీ బ్రిడ్జి ప్రధాన రహదారి వద్ద ఆటో కారు ఢీ కొని ఇద్దరికి గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... ఖమ్మం నుంచి కొత్తగూడెం వైపునకు కూరగాయల లోడుతో ఆటో వస్తుంది. అదే సమయంలో పాల్వంచ నుంచి ఖమ్మం వైపునకు కారు వస్తుంది. నందాతండా సమీపంలో కారుకు ఎదురుగా పంది అడ్డుపడటంతో దాన్ని తప్పించబోయి కారు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న రాము, మదార్‌లకు గాయాలయ్యాయి. వీరిని ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

## సీఐ మురళిని అభినందించిన ఖమ్మం సీపీ

**మధిర,జనవరి 5, ప్రభాతవార్త :**

ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో 22రోజులుగా నిర్వహించిన పోలీస్ దెహదారుడ్య పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయటంలో సహకారం అందించిన సీఐ ఒడ్డపల్లి మురళిని ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్ అభినందించారు. మురళి టీంకి అప్పగించిన బాద్యతలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రశంసాపత్రం అందజేశారు.




## గ్రామ దీపికలకు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలి



**కల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త**

గ్రామదీపికలకు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని గురువారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కల్లూరు గ్రామపంచాయితీ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం గురువారం ఆయనకు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, నెలవారీ వేతనం గ్రామ దీపికల ఖాతాలలో జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టం అమలుచేయాలని, అదనపు బాధ్యతలు అప్పగించవద్దని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఏకరూప దుస్తులు అందించాలని, భీమా సౌకర్యం రూ. 10 లక్షలు కల్పించాలని, గత కొన్ని సంవత్సరాలుగా వెట్టిచారికిరి గురవుతున్నామని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, గ్రామ దీపికల సంఘం నాయకులు శ్రీదేవి, శివ, నాగలక్ష్మి, షాహేదాబేగం, సునీత, ఫాతిమా, జ్యోతి, కృష్ణవేణి, పద్మ, నాగమణి, పుల్లమ్మ, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## తానా ఫౌండేషన్ ఆర్ధిక చేయూత



**కల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త**

తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ ఆధ్వర్యంలో ఆదరణ పథకం క్రింద కల్లూరు గ్రామపంచాయితీ నందు ఆదరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చైర్మన్ వెంకట రమణ మాట్లాడుతూ వారు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు మహిళలకు కుట్టు మిషన్లు, గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే బాలికలకు సైకిళ్ళు, రైతులకు ఉపయోగపడే 100 మంది రైతులకు సుమారు రూ. 1000/-లు విలువ చేసే కిట్టును, అదే విధంగా రూ. 500/-లు విలువచేసే 100 రగ్గులను వంద మంది వృద్దులకు పంపిణీ చేశారు. అదే విధంగా నిరుపేద విద్యార్ధిని కట్టా సాత్వికకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే లాప్‌టాప్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తానా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ సభ్యులు బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి అర్జునరావు, ఎంపిపిరఘు, జట్పిటీసీ కట్టా అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## పేలవ ప్రదర్శనగా ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళా

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

ప్రాథమిక స్ధాయి విద్యార్ధులు భాషా, గణితం విషయాల్లో కనీస సామర్ద్యాలు సాదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళా ఆకట్టుకోలేకపోయింది. పిండిప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవరం ఏర్పాటు చేసిన మండల స్ధాయి ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళా సాదాసీదాగా నిర్వహించారు. బోధనలో ఉపయోగించే బోధనాభ్యసనా సామాగ్రి ప్రదర్శన కార్యక్రమం సాయంత్రం 4గంటల వరకు జరగాల్సి ఉండగా భోజనం విరామం అనంతరం మధ్యాహ్నానికి ముగించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రాథమికోన్నత పాఠశాలలకు సెలవులు మంజూరు చేసి ఉపాధ్యాయులతో బోధనాభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు ఆంగ్ల, గణితం పరిసరాల విజ్ఞానం బోధనాభ్యసన సామాగ్రితో విద్యార్ధులు త్వరితగతిన అభ్యసనను అర్ధం చేసుకునే విధంగా ప్రదర్శించాల్సింది పోయి కొందరు ఉపాధ్యాయులు వచ్చామా...? వెల్లామా...? అన్న చందంగా ప్రదర్శనలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి



మోతె, జనవరి 05, ప్రభాతవార్త:

మిరప సాగుకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని హెచ్ఎం క్లాజ్ ఇండియా కంపెనీ వారి అగ్నివాస్ ప్రతినిధులు అలీ షేక్ సైదా ప్రసేన్జిత్ ముజుందార్ తెలిపారు. గురువారం హుస్సేన్ బాద్ గ్రామంలో నసర్ల పుల్లయ్య వ్యవసాయ క్షేత్రంలో అగ్నివాన్ మిరపరకం పంటను పరిశీలిం చారు. అగ్నివాన్ మిరప రకం అనుకున్న దానికన్నా ఎక్కువ గిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. మొక్క ఎదుగుదల, కాపు బాగుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. దిగుబడికి అనువైన రకం విత్తనాలని, కాయ చివరి వరకు సైజు తగ్గకుండా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం వల్ల అనుకున్న దానికన్నా దిగుబడి ఎక్కువ వస్తుందని, రైతులు ఎప్పటికప్పుడు మెలకువలు తెలుసుకోవాలని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రీబ్యూటర్ ఖమ్మం శ్రీ హనుమాన్ సీడ్స్ యజమాని శేఖర్, వెంకట్‌రెడ్డి, లింగయ్య, అమృతారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

## దుకాణాలకు మళ్లీ వేలంపాట నిర్వహించాలి



సూర్యాపేట, ప్రభాతవార్త:

దురాజ్‌పల్లి జాతర పెద్దగట్టు వద్ద దుకాణాలకు మళ్లీ వేలం పాట నిర్వహించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంచార్జి దర్మా ర్జున్ డిమాండ్ చేశారు. గురవారం జనసమితి పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ధర్మార్జున్ మాట్లాడుతూ దురాజ్‌పల్లి ఆలయ పరిదిలో జరిగే వ్యాపారాలకు నిర్వహిం చిన వేలం పాట లో జరిగిన అవతవకలు, అధికారపార్టీ నాయకుల దౌర్జన్యాలతో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వేలంపాటలో పాల్గొన లేకపోయారని, తద్వారా దేవదాయశాఖకు రావాల్సిన ఆదాయంలో పెద్దఎత్తున గండి పండిందని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ఒక మాఫియాలా వ్యవహరించి తక్కువ ధరకు వేలం దక్కించుకుని రెట్టింపు ధరకు స్థానికేతరులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఇప్పటివరకు జరిగిన అన్ని మేళాలను రద్దుచేసి తిరిగి వేలం పాట నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్య, ఉపాధ్యక్షులు కంబాల పల్లి శ్రీనివాస్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు వినయ్‌గౌడ్, యాకూబ్‌రెడ్డి, నెమ్మాది చినబిక్షం పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి

సూర్యాపేట, జనవరి 05, ప్రభాతవార్త:

ఫ్రిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు అన్ని సౌకర్యాలు మౌలిక కల్పనకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పెద్దగట్టు పాలకవర్గంతో కలిసి జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన లింగమంతుల స్వామి జాతరకు ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు కేటాయించినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం 10 కోట్ల మేర అభివృద్ధి నిధులను కేటాయించామని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోటి సైదులుయాదవ్, డైరెక్టర్లు కాస శ్రీను, జటంగి వెంకటేశ్వర్లు, మట్టపల్లి శ్రీనివాస్‌యాదవ్, చింతకాయల జానయ్యయాదవ్, మొండికత్తి దుర్గమ్మ, మెంతెబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి



మద్దిరాల, జనవరి 05, ప్రభాతవార్త:

మండల రెడ్డిగూడెం వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మహిళ అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బొబ్బిలి స్రవంతి 28 రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక రైతు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. అందులో బాగంగా గురువారం కూలీలతో నాటు వేసే క్రమంలో స్రవంతి నాటు వేసే కూలీల దగ్గరికి వెళ్లే క్రమంలో అప్పటికే తెగివున్న విద్యుత్ వైర్ తగలడంతో షాక్‌తో అక్కడిక్కడే పొలంలో మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఒక బాబు చరణ్ 6 ఇద్దరు కూతుర్లు ఉమా 9 వృతినతక 3 మృతురాలి భర్త బొబ్బిలి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీదే అధికారం



తుంగతుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంకినేని నివాసంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7న జరిగే బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి శ్రమించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, భూతం సాగర్, సంజీవరెడ్డి, ఎంపీటీసీ పద్మ, లింగయ్య, బీజేపీ నాయకులు వడ్ల కొండ శ్రీనివాస్, పులిపంపుల సైదులుగౌడ్, నాగరాజు, యాదగిరి, కత్తుల నరేష్, నవీన్, చంటి అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



అర్వపల్లి, జనవరి 05, ప్రభాతవార్త:

317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీపీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల సైదులు, జిల్లా నాయకురాలు తీగల పూలన్‌లు కోరారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్ 2023వ సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు దబ్బేటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీనివాసులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సైరెడ్డి మల్లారెడ్డి, అనుములపురి శ్రీదర్, గురుప్రసాద్, గోపాల్, ముత్యం ఉమ, కుంబం రేణుక, మోరా ఆనంద, సాటిక సుధాకర్, వై. మధుసూదన్‌రావు, గోపాల్ ముత్యం ఉమ, కుంభం రేణుక, మోరా ఆనంద, సాటిక సుధాకర్, వై. మధుసుదన్ రావు, రాజుల బిక్షం, చిప్పలపల్లి రవి, లింగాల రవి, పూసపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

రాభోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిఎమ్మార్ ట్రస్టు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌ట్రక్షన్ (నాక్) ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి లోని పిఎమ్మార్ ట్రస్టు భవనం నందు శిక్షణ పొందుతున్న మహిళా టైలర్‌లు, తాపీమేస్త్రీలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేసారు. ఈ పోటీలలో విజేతలయిన ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలకు పిఎమ్మార్ ట్రస్టు చైర్మన్ కుమార్తె మైలవరపు విజయనిర్మల, అల్లుడు సందర్ బహుమతులను అందచేసారు. ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను వారు చూచి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎమ్మార్ ట్రస్టు వైస్‌చైర్మన్ ఎస్‌విఆర్ పురుషోత్తం, అకౌంటెంట్ విజయ, సభ్యులు ఎం.నాగార్జున, నాక్ సెంటర్ ఇంఛార్జ్ కోంద్రు రాంబాబు, టైలరింగ్ ఫ్యాకల్టీ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజే మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

ఈ నెల 8,9,10వ తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న టియుడబ్ల్యుజే (టిజేఎఫ్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నేలకొండపల్లి నందు వాల్‌పోస్టర్‌ను శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే (టిజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లి హరీష్‌బాబు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఎన్‌డి కర్ణ, టెమ్జూ అధ్యక్షుడు వనం అచ్యుతరామారావు, కార్యదర్శి తాతా హనుమంతరావు, జర్నలిస్టులు లిక్కి హనుమంతరావు, మోర సైదులు, ఎన్.శివాజీ, కే.వెంకటేశ్వర్లు, ఎల్లుట్ల సైదులు, కోలేటి నారాయణ, పంబ శ్రీనివాస్, అబ్దుల్, రామకృష్ణ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జర్నలిస్టులకు సన్మానం



ఖిల్లా వరంగల్, జనవరి 05, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో మున్నూరు కాపు జర్నలిస్టులు ఘన విజయం సాధించారు. గురువారం వరంగల్, ఖమ్మం రోడ్డులోని రోటరీ క్లబ్‌లో వరంగల్ జిల్లా మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు కమటం వేణుగోపాల్, నన్నపునేని భరత్ కుమార్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు కత్తెరసాల కుమార స్వామి, కోశాధికారి బజ్జూరి ప్రభాకర్, సభ్యులు పుప్పాల అనిల్, మైదానం వెంకన్న, పారిజాతం సంతోష్ కుమార్, తోకల అనిల్ కుమార్, పంచకం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో కంటి వెలుగును విజయవంతం చేయాలి

**- ప్రతీ గ్రామంలో, మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షల క్యాంపులు**

**- క్యాంపులు నిర్వహణ షెడ్యూల్ ముందుగానే పంపిణీ చేయాలి**

**- ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు విజయవంతం చేయాలి : మంత్రి పువ్వాడ అజయ్**



*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశించారు. ఈ నెల 18వ తేదీ నుంచి వంద రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై కొత్తగూడెం క్లబ్‌లో కలెక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, అదనపు కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలు, ఇతర శాఖల అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కంటి వెలుగు యాప్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన నుంచి రూపుదిద్దుకున్న అద్భుత కార్యక్రమం కంటి వెలుగు అని కొనియాడారు. కంటిచూపు ఎంత ముఖ్యమో ప్రతీ ఒక్కరికీ తెలిసిందే అని, మానవతా దృక్పదంతో కూడిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నూటికి నూరుశాతం విజయవంతం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు,



అధికారులందరినీ భాగస్వాములు చేయాలన్నారు. మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా గిన్నిస్ రికార్డులో నమోదయ్యే తరహాలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కోటి 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 18 నుంచి జరిగే మలి విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 481 గ్రామాల్లో 48 టీమ్‌ల ద్వారా 7.90 లక్షల మందికి చికిత్స అందించనున్నామని, అందుకు తగు ఏర్పాట్లు చేశామని, సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, కలెక్టర్ అనుదీప్, మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మి, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్ఎస్ రవిబాబు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రాపత్తు ఉత్సవం

**-రామయ్య సేవలో తరించిన తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ దంపతులు**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలలో ఐదవ రోజు స్థానిక తహసిల్దార్ నివాసం వద్ద ఉన్న శ్రీరామదాస మండపంలో వైభవోపేతంగా గురువారం స్వామివారి రాపతోత్సవం కార్యక్రమం జరిగింది. అధ్యయనోత్సవాలలో ముఖ్యఘట్టాలైన తెప్పోత్సవం, వైకుంఠ ద్వారదర్శనం ముగిసిన అనంతరం జరిగే రాపత్తు ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ సిబ్బందితో కలిసి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేలుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ స్థానిక యూ.బీ రోడ్డులోని తహసిల్దార్ నివాసం వద్ద ఉన్న శ్రీరామదాసు మండపంనకు చేరుకున్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ దంపతులు స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి సేవలో తరించారు. డి.టి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు, బిక్కులాల్, సిబ్బంది రమేష్, నవీన్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సాయి మందిరంలో అన్నదానం

*భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:*

జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం, అర్చనలు జరిపారు. స్వర్ణహారం స్వర్ణ కిరీటం అలంకరింపజేశారు. నూతన సంవత్సరం మొదటి గురువారం పురస్కరించుకుని మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం జరిపారు. 900 మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. వందమందికి వృద్ధాశ్రమానికి భోజనం అందజేయడం జరిగిందని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వవిప్ రేగాకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 5:*

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో పిల్లారిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నూతనసంవత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం



నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, రైతుసమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.వెంకట్‌రెడ్డి, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు వి.కృష్ణమోహన్, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ.చారి, పొనుగోటి కిషన్‌రావు, లయన్స్ ఎం.నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, బొడ్లపాటి వెంకన్న, చింతపల్లి శ్రీరాములు, కత్తి రాము, భూక్యా ప్రసాద్, తార, డాక్టర్ జయశ్రీ, కె.చంద్రమోహన్, ఎం.సారంగపాణి లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలు చర్యలు తీసుకుంటుంది**

**-రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ, ట్రైకార్ ద్వారా గ్రామీణ గిరిజన మహిళల జీవనోపాధి కోసం ప్రవేశపెడుతున్న వివిధ రకాలైన పథకాలు గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొంది వారి కుటుంబాలను పోషించుకోవాలని అలాగే పది మంది మహిళలకు ఉపాధి చూపేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం భద్రాచలంలోని శ్రీ లక్ష్మీ గణపతి జాయింట్ లేబిలిటీ గ్రూప్‌లోని మహిళలు తయారు చేస్తున్న న్యూట్రిషన్ కేంద్రాన్ని, జిసిసిలోని షాంపూ, సబ్బులు తయారీ కేంద్రం ఐటిడిఏలోని ఎమ్మెస్ యూనిట్ ద్వారా



తయారు చేస్తున్న జ్ఞాపకం కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు ఆశ్రమం పాఠశాలలను వసతి గృహాలు గురుకులాలు ఈఎంఆర్ఎస్ పాఠశాలలను నెలకొల్పి చక్కని విద్యుత్‌తోపాటు బాలికలకు పరిపుష్టికరమైన ఆహారం అందించడంతోపాటు వారికి ఆరోగ్య పరిరక్షణకు న్యూట్రిషన్ ఫుడ్, షాంపులు, సబ్బులు, ఆడపిల్లలకు న్యాప్కిన్లు జీసీసీ ద్వారా అందించి వారి యొక్క చదువు సక్రమంగా జరగడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందించవలసిన విషయమని, అలాగే న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్న మహిళలు గిరిజన విద్యార్థులు మన సంస్థ నుండి సరఫరా చేసిన పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకుంటున్నందున చాలా జాగ్రత్తగా తయారుచేసి నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్‌ను సరఫరా చేయాలని అలాగే షాంపూలు, సబ్బులు కూడా అలాగే తయారు చేయాలని ఎటువంటి కల్తీ రకమైన ద్రావణాన్ని వాడకూడదని అన్నారు. అనంతరం న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్న మహిళలు జిసిసి ద్వారా సరఫరా చేసిన జొన్నలను ఇతర వస్తువులను నాణ్యమైనవి తీసుకొని చాలా పరిశుభ్రంగా న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేస్తున్నామని తెలిపారు. అలాగే షాంపూలు సభ్యులు తయారు చేస్తున్న మహిళలు సబ్సిడీ కింద 60% బ్యాంకు లోన్ 30% మా యూనిట్ తరపున సభ్యులందరం కలిసి 10% ఈ యొక్క సంస్థను నడిపిస్తున్నామని క్రమం తప్పకుండా ఇక్కడ తయారు చేస్తున్న వస్తువులు అన్ని ఆశ్రమం పాఠశాలలకు, వసతి గృహాలకు గురుకులాలకు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలకు సరఫరా చేస్తూ అలాగే గిరిజన గ్రామాలలోని డిఆర్ డిపోలో కూడా అందిస్తున్నామని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలోనే కాక బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలకు కూడా వచ్చే సంవత్సరం ఈ యూనిట్ల ద్వారా తయారయ్యే న్యూట్రిషన్ ఫుడ్, షాంపూలు, సబ్బులు, న్యాప్కిన్స్ సరఫరా చేయడానికి మా తరపున ప్రణాళికలు సిద్ధం చేసి అందరికీ ఆదేశాలు జారీ చేస్తామని ఆయన గ్రూప్ మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్‌బాబు, చైర్మన్ పిఎ గంగారం, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, డిఎంజీసీసీ విజయ్‌కుమార్, గ్రూప్ మహిళలు రామమ్మ, రాధ, చుక్కమ్మ, సులోచన, బేబీ, రాణి, రంజిత, సాయి పాల్గొన్నారు.